RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 278 గురువారం 08 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## గుజరాత్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంను పేల్చేస్తాం!




### పాకిస్థాన్ పేరిట ఈమెయిల్

- గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ కు అందిన ఈమెయిల్
- ఆపరేషన్ సిందూర్ పరిణామాల నేపథ్యంలో తీవ్రంగా పరిగణిస్తున్న అధికారులు
- గుజరాత్ పోలీసులు, సైబర్ క్రైమ్ విభాగం దర్యాప్తు

## దేశభద్రతకే తొలి ప్రాధాన్యం



పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదని, మన దేశ భద్రతే ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. అత్యవసర సర్వీస్ లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ఈ సమావేశంలో సీఎం నిర్ణయం తీసుకున్నారు.

**పాకిస్థానీయులు, బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకోవాలి**

రాష్ట్రంలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని - మిగతా 2 లో

- సైనికులకు సంఘీభావంగా రేపు ర్యాలీ
- ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదని, మన దేశ భద్రతే ముఖ్యం
- పాకిస్థానీయులు, బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకోవాలి
- భారత భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు

## కేంద్ర జల సంఘం చైర్మన్ తో ఉత్తమ్ భేటీ



- తెలంగాణ నీటిపారుదలకు సంబంధించి అనేక విషయాలపై ఆయన చర్చ
- మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ

సిడబ్ల్యుసి చైర్మన్ అతుల్ జై తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ నీటిపారుదలకు సంబంధించి అనేక విషయాలపై ఆయన చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా..కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) చైర్మన్ అతుల్ జైన్‌తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ఇవాళ భేటీ అయ్యారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై "జాతీయ డామ్ సంరక్షణ సంస్థ"(ఎన్.డి.ఎస్.ఎ) నివేదిక ఇచ్చిన నేపథ్యంలో - మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా 'హై అలర్ట్'




పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం విరుచుకుపడిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా బలగాలు, పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్తగా దేశంలోని పలు ముఖ్య నగరాల్లో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. పంజాబ్, రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. పోలీసులు, రక్షణ శాఖ వర్గాలతో సమన్వయం - మిగతా 2 లో

- ఆ రాష్ట్రాల సీఎంలతో అమిత్ షా ఎమర్జెన్సీ మీటింగ్!
- 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో దేశంలో హై అలర్ట్
- అమిత్ షా అత్యవసర సమావేశం!
- సరిహద్దు గ్రామాల ప్రజలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు, బంకర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ
- పంజాబ్, రాజస్థాన్‌లో హై అలర్ట్. ఉత్తర్‌ప్రదేశ్ రెడ్ అలర్ట్ జారీ

## 'ఆపరేషన్ అభ్యాస్'


- సైరన్ శబ్దాలతో మార్మోగిన విశాఖ
- విశాఖలో సైరన్ శబ్దాలతో ప్రారంభమైన మాక్ డ్రిల్
- అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన
- మాక్‌డ్రిల్‌లో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు, వైద్య పాలొన్న సిబ్బంది



భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తల వేళ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆపరేషన్ అభ్యాస్ పేరిట విశాఖలో మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ దళాలు ప్రజలను ఎలా కాపాడతాయి అనే దానిపై ఓల్డ్ పోస్టాఫీసు కూడలి వద్ద స్థానికులకు అవగాహన కల్పించారు. విశాఖలో నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా సైరన్ మోగించి బహుళ అంతస్తు భవనంలో మంటలు చెలరేగేలా చేశారు. - మిగతా 2 లో

## భారత దళాలకు సెల్యూట్..

- దశాబ్దాలుగా సహనం.. సహనం! .. పవన్ కళ్యాణ్
- ఉగ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు చేసినందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రశంస
- మన దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉంది. మన సాయుధ దళాలకు మద్దతు ఇస్తుంది"



పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు భారత సాయుధ దళాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పహల్గామ్ ఉగ్రదాడికి వేగంగా ప్రతీకారం తీర్చుకున్న భారత సాయుధ దళాల యోధులకు నేను గర్వంగా సెల్యూట్ చేస్తున్నాను. వారి అసమాన ధైర్యం, కచ్చితత్వంతో, ఉక్కు సంకల్పంతో - మిగతా 2 లో

## అమరావతికి దిగ్గజ సంస్థల క్యూ..




మరో 7 కంపెనీలకు భూముల కేటాయింపు

సీఎం చంద్రబాబు అధ్యక్షతన అథారిటీ సమావేశం

## శ్రీశైలం డ్యాం దిగువన 143 అడుగుల గొయ్యి




- నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ప్రమాదమేనా?
- బ్యారేజీ దిగువన 143 అడుగుల లోతులో గొయ్యి
- పునాది కన్నా లోతుగా గొయ్యి
- దిగువన నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీలకు భారీనష్టం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న తెలంగాణ డ్యాం సేఫ్టీ కమిటీ
- గొయ్యి ఉన్నట్లు బాతిమెట్రిక్ సర్వేలో గుర్తింపు

శ్రీశైలం డ్యాం దిగువన ఏర్పడిన గొయ్యితో పెనుముప్పు సంభవించే అవకాశం ఉంది. 2009లో కృష్ణా నదికి వచ్చిన భారీ వరదలతో ఈ గొయ్యి(ప్లంజ్ పూల్) ఏర్పడగా ఏటా వచ్చే వరదతో ఇది మరింత పెద్దదిగా అవుతోంది. జాతీయ సంస్థలు చేసిన రిసెర్చ్‌లలో ఈ గొయ్యి దాదాపు 143 అడుగుల లోతు ఉన్నట్లు గుర్తించారు. మళ్లీ వర్షాకాలం రానే వస్తోంది. భారీ స్థాయిలో వరదలు వస్తే డ్యాం పరిస్థితి ఏమిటన్న ప్రశ్నపై అధికార వర్గంలో చర్చ జరుగుతోంది. - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# భారత దళాలకు సెల్యూట్..



మన దేశం తనను తాను రక్షించుకుంటుందని వారు మళ్లీ నిరూపించారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు పూర్తి మద్దతును వ్యక్తం చేస్తూ, మోదీ నిర్ణయాత్మక నాయకత్వాన్ని ప్రశంసిస్తూ "ఈ రోజు, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రపంచం మన బలం, దృఢ సంకల్పాన్ని చూసింది. మన దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉంది. మన సాయుధ దళాలకు మద్దతు ఇస్తుంది" అని ప్రకటించారు.

**దశాబ్దాలుగా సహనం.. సహనం! .. పవన్ కల్యాణ్**

మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతంకి "ఆపరేషన్ సింధూర్" తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధాని మోడీకి కృతజ్ఞతలు అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్ చేశారు.. మేము ఎప్పుడూ మీ వెన్నంటే ఉంటున్నామంటూ పేర్కొన్నారు.

# గుజరాత్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంను పేల్చేస్తాం

ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఉత్సాహంగా కొనసాగుతున్న వేళ, అహ్మదాబాద్‌లోని ప్రఖ్యాత నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో భద్రతా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. రాబోయే రోజుల్లో ఇక్కడ కీలక ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది.గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ అధికారిక ఈమెయిల్ చిరునామాకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఓ బెదిరింపు సందేశం అందినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'మేము మీ స్టేడియంను పేల్చివేస్తాం' అనే హెచ్చరికతో కూడిన ఈ మెయిల్‌ను 'పాకిస్థాన్' పేరుతో పంపినట్లు సమాచారం. ఈ బెదిరింపును అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' పరిణామాల తర్వాత ఈ తరహా హెచ్చరిక రావడంతో భద్రతా ఏజెన్సీలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.గుజరాత్ పోలీసులు, సైబర్ క్రైమ్ నిపుణుల బృందం ఈమెయిల్ మూలాలపై దర్యాప్తు ప్రారంభించాయి. బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి పంపారనే విషయాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో ట్రేస్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం నరేంద్ర మోదీ స్టేడియం పరిసర ప్రాంతాలతో పాటు, స్టేడియం లోపల కూడా భద్రతా ఏర్పాట్లను గణనీయంగా పెంచారు.

# దేశభద్రతకే తొలి ప్రాధాన్యం

ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉద్యోగులు, మంత్రులందరూ అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని ఇలాంటి వాటిని ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలన్నారు. ఫేక్ న్యూస్ ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్స్ అందుబాటులో ఉంచాలి**

ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్స్ అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని సూచించారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసర మెడిసిన్, ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని, బ్లడ్ బ్యాంకు ల్లో రక్తనిలువలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

**భద్రత పెంచండి**

అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని శాంతి భద్రతల కు భంగం కలుగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ లోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూం కి అనుసంధానం చేయాలన్నారు. హైదరాబాద్ లోని అన్ని విదేశీ రాయభార కార్యాలయాలు, ఐటీ సంస్థల వద్ద భద్రత పెంచాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటీ మీద దృష్టి సారించాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే పీస్ కమిటీ లతో మాట్లాడాలని హిస్టరీ షీటర్ లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

**సైన్యానికి సంఘీభావంగా రేపు ర్యాలీ**

దేశ సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇచ్చేలా భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఇతర నేతలు హాజరుకానున్నారు.

**ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు**

భారత భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడని రేవంత్ రెడ్డి అన్నారు. భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రతి భారతీయుడు గర్వ పడుతున్నాడని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రతి పౌరుడు ఆర్మీకి అండగా ఉండాలని పిలుపునిచ్చాడు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తను బాధ్యతలు తాను నిర్వర్తిస్తున్నానని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ పార్టీలను పక్కకు పెట్టి ఒక్కటిగా ఉండాల్సిన సమయం ఇది అని అన్నారు. భారత రక్షణ రంగంలో హైదరాబాద్ పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో శత్రు దేశం దాడి చేస్తుందన్న సంకేతాల మేరకు రాష్ట్రంలో అన్ని విభాగాలను అప్రమత్తం చేశామని రేవంత్ రెడ్డి అన్నారు.

# కేంద్ర జల సంఘం చైర్మన్ తో ఉత్తమ్ భేటీ



తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఇంకా.. సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల గురించి చూస్తే.. సమ్మక్క, సారక్క, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు. కృష్ణానది పై పలు చోట్ల టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు అంశం కూడా ఉంది. అనంతరం సమావేశం గురించి ఉత్తమ్ వివరాలు వెల్లడించారు.మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీ లను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మేడిగడ్డ డిజైన్.. ఆపరేషన్ లోపాలు ఉన్నాయని ఎన్ డి ఎస్ ఏ నివేదిక స్పష్టం చేసింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్ట్ పునరుద్ధరణ ఎలా చేయాలని మార్గాలు అన్వేషిస్తున్నాం. డిపిఆర్ లో చూపెట్టిన స్థలం వేరు, ఒక ప్రాంతంలో కడతామని మరో ప్రాంతంలో మేడిగడ్డ కట్టారు. మేడిగడ్డ , సుందిళ్ల బ్యారేజ్ ల విషయంలో సిడబ్ల్యుసి సంప్రదింపులతో ముందుకు వెళ్లాలని ఎన్డీఎస్ఏ సూచించింది. పాడైపోయిన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్ లపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించా. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు కడతాం. సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టిఎంసిల నీటి కేటాయింపులు వేగంగా జరపాలని కోరా. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కి 90 టీఎంసీలు నీటి కేటాయింపులు చేశారు. మొదటి ఫేస్ కింద వాటిలో తక్షణమే 45 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేశాను. అక్రమ నీటి తరలింపుకు చెక్ పెట్టేందుకు కృష్ణాజలాలకు టెలిమెట్రీ పెట్టాలని కోరాం. పోలవరం బ్యాక్ వాటర్ తో తెలంగాణ కొంత ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. దానికి రిటెన్షన్ వాల్ ను నిర్మించాలని కోరాం." అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

# దేశవ్యాప్తంగా 'హై అలర్ట్'

## మొదటిపేజీ తరువాయి

చేసుకొని ముందుకుసాగాలని ప్రజలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని యూపీ డీజీపీ సూచించారు.

సురక్షిత ప్రాంతాలకు తరలింపు

మరోవైపు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రకటించారు. సరిహద్దు గ్రామాల ప్రజలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు, బంకర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జమ్మూలోని భారత సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. సీఎం ఒమర్ అబ్దుల్లాతో కశ్మీర్‌లో పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని భద్రతా చర్యలు కల్పించాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు.




ఎమర్జెన్సీ మీటింగ్

అటు 'ఆపరేషన్ సిందూర్ ' నేపథ్యంలో పాక్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అత్యవసరంగా సమావేశమయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన భేటీలో జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్ సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు పాల్గొన్నారు. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో 'ఆపరేషన్ సిందూర్', అనంతర పరిణామాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. దేశంలో అంతర్గత భద్రతను సమీక్షించిన అమిత్ షా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతర నిఘా అవసరమని పేర్కొన్నారు.

# 'ఆపరేషన్ అభ్యాస్'

## మొదటిపేజీ తరువాయి



అందులో చిక్కుకున్నవారిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది లోపలికి ప్రవేశించి క్షతగాత్రులను భుజాన వేసుకుని నిచ్చెన సహకారంతో కిందకు దింపారు. అప్పటికే సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బంది బాధితుడిని స్ట్రెచర్‌పై వైద్య శిబిరానికి తరలించి చికిత్స అందించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు.ఇంట్లో చెలరేగిన మంటలను వివిధ శాఖల సమన్వయంతో మంటలను ఆర్పేసిన ఫైర్ సిబ్బంది, గ్యాస్ లీకై సిలిండర్ నుంచి వస్తోన్న మంటలను అదుపులోకి తెచ్చారు. ఆ తర్వాత ఘటనా స్థలానికి చేరుకున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, పర్సనల్ ప్రొటెక్టివ్ పరికరాలు ధరించి ప్రమాదానికి గురైన భవనంలోకి ప్రవేశించారు. భారీగా ఏర్పడ్డ పొగతో ఉక్కిబిక్కిరై అపస్మారక స్థితిలో ఉన్న క్షతగాత్రులను రక్షించి, ఆసుపత్రికి ఎలా తరలిస్తారన్న ప్రక్రియను ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు. తద్వారా భవనాల నుంచి ప్రజలను బయటకు తీసుకువచ్చే ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ మాక్‌డ్రిల్‌కు ఎన్?సీసీ విద్యార్థులు సహాయసహకారాలు అందించారు. యుద్ధసమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స, ఆస్పత్రులకు తరలించడంపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు.అదే విధందా విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలోనూ డిఫెన్స్ మాక్‌డ్రిల్ జరిగింది. ఎన్‌డీఆర్ఎఫ్, ఎన్?సీసీ ఏయూ విద్యార్థులు సంయుక్తంగా ఈ మాక్ డ్రిల్ చేశారు. ఏయూ వీసీ ఆచార్య జి.వి. రాజశేఖర్, రిజిస్ట్రార్ ధనుంజయరావు, గ్రూప్ కమాండర్ కల్నల్ తాపస్ మండల్ నేతృత్వంలో ఈ మాక్ డ్రిల్ జరిగింది. భారత్ పాక్ మధ్య యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విశాఖలో నేవీ స్థావరాలున్నాయని, యుద్ధ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అనుసరించే విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.రైల్వే స్టేషన్?లో పోలీసుల మాక్ డ్రిల్: శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ రైల్వే స్టేషన్?లో విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో మాక్? డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జనసంచారం ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాంబు దాడులు, కాల్పులు జరిగినప్పుడు జన సంచారం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు నేలపై పడుకోవాలని సూచించారు.

# శ్రీశైలం డ్యాం దిగువన 143 అడుగుల గొయ్యి

## మొదటిపేజీ తరువాయి



ఆనకట్ట రక్షణపై డ్యాం సేఫ్టీ కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తూ నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇటీవల ప్రజంటేషన్ ఇచ్చింది. అంతేకాకుండా పలు లేఖలు రాసింది. రెండు రోజుల క్రితం కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ అయిన సందర్భంగానూ కమిటీ ఛైర్మన్, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్? ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ మరోమారు మరమ్మతుల విషయాన్ని గుర్తు చేశారు. శాశ్వత మరమ్మతులు ఇప్పటికిప్పుడు సాధ్యం కాకపోయినా తాత్కాలిక పనులు చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు.పునాది కన్నా లోతుగా గొయ్యి : కృష్ణా నదిలో 14 లక్షల క్యూసెక్కుల స్థాయిలో భారీగా వరద వచ్చినా నీటిని దిగువకు విడుదల చేసేలా శ్రీశైలం ఆనకట్టను డిజైన్ చేసి అప్పట్లో నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం(2009) ఉన్న సమయంలో 25 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. ఆ సమయంలో డ్యాం గేట్ల దిగువన స్పిల్‌వేకు సమీపంలో భారీ గొయ్యి పడింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ఈ గొయ్యిపై బాతిమెట్రిక్ సర్వేను చేసింది. 400 మీటర్ల వెడల్పు, 143 అడుగుల లోతుగా ఈ గొయ్యి ఉన్నట్లు నివేదించింది.ఆనకట్ట పునాది కన్నా లోతులో ఈ గొయ్యి ఉన్నట్లు బాతిమెట్రిక్ సర్వేలో గుర్తించారు. శ్రీశైలం ఆనకట్ట దిగువన ఏర్పడిన ప్లంజ్‌పూల్ ముప్పును రాష్ట్ర డ్యాం సేఫ్టీ కమిటీ అంచనా వేసిన వెంటనే ఎన్డీఎస్ఏకు నివేదించింది. శ్రీశైలం జలాశయం తెలంగాణ, ఏపీ రాష్ట్రాలలో వ్యవసాయానికి జీవనాడి. వర్షాకాలంలో నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు ఉంటే అది 23 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో సమానం. ఎండాకాలంలో నీళ్లు అడుగంటిన సమయంలో దాదాపు 130 టీఎంసీలు అంటే 14 లక్షల క్యూసెక్కులకు సమానంగా ఉంటాయి.ఆనకట్టకు ఏదైనా అనుకోని ప్రమాదం ఏర్పడితే ఇంత భారీ ప్రవాహం డ్యాం నుంచి ఒకేసారి దిగువకు విడుదలవుతుంది. దిగువన ఉన్న నాగార్జునసాగర్ తర్వాత ఉన్న పులిచింతల, ప్రకాశం బ్యారేజీల పరిస్థితి తీవ్ర ప్రమాదంలో పడుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలో కీలకమైన తెలంగాణ వైపు 900 మెగావాట్లు, ఏపీ వైపు 770 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. వీటన్నింటిపైనా ప్రభావం పడుతుందని నివేదికను సమర్పించింది.తాత్కాలిక మరమ్మతులకు అవకాశం : మూడేళ్ల క్రితం రిజర్వాయర్స్ మేనేజ్?మెంట్ కమిటీ(ఆర్ఎంసీ) మరమ్మతుల అవసరాన్ని, నిధుల కేటాయింపులపై కృష్ణా బోర్డుకు నివేదిక ఇచ్చింది. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థ కూడా పలు సిఫార్సులు చేసింది. తాత్కాలిక మరమ్మతులకు టెట్రాపాడ్స్‌ను (ముంబయి సముద్రతీరం కోతకు గురికాకుండా ఏర్పాటు చేసే నిర్మాణాలు) వినియోగించాలని తెలంగాణ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచించింది. మరోవైపు ఏపీ జలవనరులశాఖ పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్‌కు రిసెర్చ్ బాధ్యతలు అప్పగించింది.

# అమరావతికి దిగ్గజ సంస్థల క్యూ..



## మొదటిపేజీ తరువాయి

రాజధానిలో కొత్తగా ఏడు సంస్థలకు భూకేటాయింపులు చేస్తూ సీఆర్డీఏ అథారిటీ నిర్ణయం తీసుకుంది. గతంలో 64 సంస్థలకు భూముల కేటాయింపులు పూర్తికాగా.. తాజాగా మరో 7 సంస్థలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాజధానికి సంబంధించి భూ కేటాయింపులు.. టెండర్ల ప్రక్రియపై మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సీఆర్‌డీఏ 47వ అథారిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అంతకుముందు భూ కేటాయింపులకు సంబంధించి పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎక్సైజ్, గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కే కన్నబాబు తదితరులతో కూడిన మంత్రివర్గ ఉపసంఘం భేటీలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలతో పాటు అమరావతి పునర్నిర్మాణ పనుల టెండర్లను సీఆర్‌డీఏ అథారిటీ సమావేశం ఆమోదించింది. ఈ సమావేశాలకు సంబంధించిన వివరాలను మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు.2014-19 మధ్య కాలంలో అమరావతిలో అర్ధంతరంగా నిలిచిన పనులు పూర్తిచేసేందుకు టెండర్లు పిలవాలని సమావేశం తీర్మానించింది. ఇందులో భాగంగా గెజిటెడ్ అధికారుల భవనాలను రూ. 514.41 కోట్లతో పాటు, మరో 194.73 కోట్ల మేర బాహ్య మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు పూర్తిచేసేందుకు టెండర్లు ఆహ్వానించనున్నారు.కాగా రూ. 506.67 కోట్లతో 9 టవర్లలో నాన్ గెజిటెడ్ అధికారుల భవనాలు, మరో 12 టవర్లకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులకు రూ.517.10 కోట్లతో చేపట్టే పనులకు సీఆర్‌డీఏ అథారిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మొత్తం నాలుగు ప్యాకేజీలుగా రూ. 1732.31 కోట్ల అంచనాతో పనులు ప్రారంభించేందుకు టెండర్లు ఖరారు చేయనున్నారు.రాజధానిలో 190 ఎంఎల్డీ సామర్థ్యం గల వాటర్ ట్రీట్‌మెంట్ నిర్మాణంతో పాటు ఐదేళ్ల పాటు ఆపరేషన్, నిర్వహణకై 560.57 కోట్లతో టెండర్లు పిలిచేందుకు అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అలాగే ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి 494.86 కోట్లతో టెండర్లకు ఆమోదం లభించింది. జాతీయ రహదారులకు అనుసంధానం చేసేలా ఈ -13 రోడ్డును 4.10 కి.మీ మేర 384.78 కోట్లతో, ఈ %-% 15 రోడ్డును 3.98 కి.మీ మేర 70 కోట్లతో మౌలిక సదుపాయాలతో కలిపి పొడిగించేందుకు అథారిటీ నిర్ణయం తీసుకుంది. ఇక సీడ్ యాక్సిస్ రోడ్డు ఈ-3లో 1.5 కి.మీ మేర ఎలివే-టె-డ్ రోడ్డు నిర్మాణానికి సీఆర్డీ అథారిటీ ఆమోదముద్ర వేసింది.ఇదిలా ఉండగా మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు మరో 7 సంస్థలకు భూములు కేటాయించేందుకు సీఆర్‌డీఏ అథారిటీ సుముఖత వ్యక్తం చేసింది. భూముల కేటాయింపు వివరాలిలా ఉన్నాయి.

క్వాంటం వ్యాలీ - 50 ఎకరాలు
లా యూనివర్శిటీ - 55 ఎకరాలు
ఇన్ కం ట్యాక్స్ డిపార్ట్ మెంట్ ఆఫీసు - 0.78 ఎకరాలు
ఐఆర్ సీటీ-సీ - ఒక ఎకరం

బసవతారకం క్యాన్సర్ ఫౌండేషన్ కు గతంలో కేటాయించిన 15 ఎకరాలకు అదనంగా 6 ఎకరాలు (కళాశాల ఏర్పాటుకు)

కోస్టల్ బ్యాంకు - 0.4 ఎకరాలు
రెడ్ క్రాస్ సొసైటీ - 0.78 ఎకరాలు

గతంలో 2014-19 మధ్య కాలంలో మొత్తం 131 సంస్తలకు భూములు కేటాయించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరిగి ఆయా సంస్థలతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. ఎవరెవరు ఎప్పుడెప్పుడు సంస్థల ఏర్పాటు పనులు ప్రారంభిస్తారు. ఎంతెంత స్థలం అవసరం అనే దానిపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చించారు.కొన్ని సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటును త్వరలోనే ప్రారంభించేందుకు ముందుకు రాగా, మరికొన్ని సంస్థలు ఉపసంహరించుకున్నాయి. దీంతో ఆయా సంస్థలకు భూకేటాయింపులు రద్దు చేసి. కొత్తగా వచ్చిన ప్రతిపాదనలు పరిశీలించి భూకేటాయింపులు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపిన వాటికి సీఆర్డీఏ అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అథారిటీ సమావేశంలో కొత్తగా ఆరు సంస్థలకు కేటాయింపులు చేశామన్నారు. ఇప్పటివరకు 71 సంస్థలకు వెయ్యేకరాల మేర కేటాయింపులు జరిగినట్లు వివరించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే సమాచారం ఇవ్వండి

**క్రిమినల్ కేసులు పెట్టి చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం**

**లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 7 :** జిల్లాలో నకిలీ విత్తనాలు అమ్మితే సమాచారం ఇవ్వాలని, చట్టరీత్య చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో రానున్న వర్షాకాలం 2025 సందర్భంగా జిల్లాలోని రైతులకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.రైతు సోదర సోదరిమణులు నకిలి పత్తి విత్తనాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలి అని సూచించారు.విత్తనాల లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ వద్ద మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి అని తెలిపారు.కొనుగోలు చేసిన పత్తి విత్తనాలకు తపనిసరిగా రశిధు పొందాలి , పంట కాలం ముగిసే వరకు రశిధు ను జాగ్రత్తగా భద్రపరచాలి అని వివరించారు.పత్తి విత్తన నాన్యత లోపం వలన జరిగే పంట నష్టమును నిర్ధరించి, పంట నష్ట పరిహారం ఇపించడానికి పత్తి విత్తన కొనుగోలు రశిధు ఉపయోగపడగలదని గుర్తుంచుకోవాలి అని సలహా ఇచ్చారు.కొనుగోలు చేయధలిచిన ప్రతి పత్తి విత్తన ప్యాకెట్ పైన ప్యాకింగ్ తేదీని సరిచూసుకోవాలి. ఎం ఆర్ పి రేటు కన్న ఎక్కువ ఇచ్చి పత్తి విత్తనాలు కొనగోలు చేయకండి. ఎవరైన ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ అమ్మజూపిన వెంటనే మీ మండల వ్యవసాయ అధికారి కి సమాచారం అందించాలి అన్నారు.మీకు సమీపంలో లైసెన్స్ కలిగి విత్తన డీలర్ నుంచి కాకుండా వేరే ఎవరి ధగర నుండి పత్తి విత్తనాలు కొనుగోలు చేయకూడదు అని.మరి ముఖ్యంగా విడి పత్తి విత్తనాలు అమ్మే వారి దగ్గర, రాత్రి సమయంలో అమ్మే వారి దగ్గర, ఎమ్మార్పీ రేటు కంటే తక్కువగా అమ్మే వారి దగ్గర, అనుమానాస్పదంగా వ్యవహారించే వారి దగ్గర, అసలు కొనుగోలు చేయవద్దని సూచించారు.అవి నకిలి విత్తనాలు కావచ్చు లేదా ఎవరైన నకిలి పత్తి విత్తనాలు అమ్మతానికి ప్రయత్నం చేస్తే వెంటనే ఆ యొక్క సమాచారం మీ మండల వ్యవసాయ అధికారి కి తెలియజేయాలి మీరిచ్చిన సమాచారం గోప్యంగా తెలియచేయండి. మండల వ్యవసాయ అధికారి వచ్చి అట్టి వారి నుండి నాకిలి విత్తనాలను స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ఛట్టరిత్యా చర్యలు తీసుకుంటారని వివరించారు.

# 2025 మే 20దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో యాజమాన్యాలకు సమ్మె నోటీసులు



**నర్సంపేట తెలంగాణ సేన :** 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కి, రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్ కి, మున్సిపాలిటీ మేనేజర్ సానిటరీ ఇన్స్పెక్టర్ సమ్మె నోటీసును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు %ూ×ఖీఖ (అవష%) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేష్, %దీ=ఖ% జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, డివిజన్ బాధ్యులు ఎలకంటి రాజేందర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ, పాల్గొని మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలు చేసి కార్మిక హక్కులను సాధించుకుంటే ఈ పది సంవత్సరాల కాలంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక హక్కులను చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా కొత్త చట్టాలను తీసుకొచ్చి యాజమాన్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తూ ఈరోజు కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం కొనసాగిస్తుందని పని గంటలు ఈఎస్ఐపిఎఫ్ పెన్షన్ సౌకర్యాలు పని భద్రత రకరకాల చట్టాలను తొలగిస్తూ కార్మిక వర్గాన్ని సంఘాలు పెట్టుకోకుండా అక్కులను అడగకుండా పోరాటాలను చేయకుండా నిర్భంధాన్ని ప్రయోగిస్తుందన్నారు ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరగడం మూలంగా కార్మిక వర్గం ప్రజానీకం కొనలేని స్థితిలో కొట్టుమిట్టాడుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారు దేశంలో ఉన్న ఖనిజ సంపద ప్రభుత్వ రంగ సంస్థలను కుళ్ళు గుత్తగా కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తూ ఉన్న పరిస్థితి దాపరించిందన్నారు అందుకోసమే బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు అసోషన్స్ ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి అందులో భాగంగా నర్సంపేటలో సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలకు మే 20న బందును పాటించాలని వారికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాలడుగుల రమేష్, గడ్డమీది బాలకృష్ణ, పెరుమాండ్ల రవి, నాయకులు మార్త నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి రక్షణ డిమాండ్ ల సాధన

**మే 20 న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలి**

**తె. వ్య. కా. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడు. కొండమడుగు నరసింహ, గంగాదేవి సైదులు**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 7 :** ఉపాధి హామీ చట్టం రక్షణ, డిమాండ్ ల సాధన కోసం మే 20 న జరప తలపెట్టిన గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, రాష్ట్ర కమిటీ సభ్యుడు, గంగాదేవి సైదులు పిలుపునిచ్చారు.జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల మండల పరిధిలోని పెద్దకొండూరు, చిన్నకొండూరు గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్న అనంతరం నర్సింహ, సైదులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనేక పోరాటాలు చేసి సాధించుకుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పథకాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. నీడ కోసం టెంట్, తాగడానికి సరిపడా నీళ్లు, మెడికల్ కిట్టు, పనిచేయడానికి పనిముట్లు ఇస్తే నేడు బీజేపీ ప్రభుత్వం ఆ మౌలిక వసతులు అన్ని తొలగించిందని విమర్శించారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీ కార్మికులతో చెలగాట మాడుతున్నారని ధ్వజమెత్తారు. రెండు పూటలా ఫోటోల విధానం, ఆధార్ కార్డు అనుసంధానము చేసి అనేక కొర్రీలు పెడుతుందని విమర్శించారు. పేరుకు రోజుకు 307 రూపాయలు ఇవ్వాలని ఉన్న కొలతల పేరుతో 150 నుండి 200 రూపాయలు దాట్టడం లేదని ఈ చాలీచాలని కూలితో తమ కుటుంబాలు ఏ విధంగా పోషించుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి 600 ఇచ్చి, మౌలిక వసతులు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాపోతు పద్మ, మానే సలయ్య, మండల ఉపాధ్యక్షులు చింతల సుదర్శన్, జక్కిడి రమణారెడ్డి, గూడూరు తిరుమల్ రెడ్డి, సంజీవ లక్ష్మయ్య, జక్కిడి



రాజిరెడ్డి, ఉపాధి హామీ కార్మికులు పార్వతమ్మ సత్తమ్మ, అండమ్మ, సుగుణమ్మ, లక్ష్మమ్మ ,యశోద రమణమ్మ, ఐలమ్మ, పావని నిర్మల, సుగుణ, శంకరమ్మ, రాములమ్మ, ఈశ్వరమ్మ, చంద్రమ్మ, అనిత, లావణ్య, నరసింహ, ముత్తయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, పాపయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న వారికి నూతన పాస్ బుక్‌లు

**రొడ్డ అంజయ్య 3 వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయండి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 7 :** ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ, నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ, అమర జీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య మూడవ వర్ధంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ జిల్లా అధ్యక్షులు, అనేక కూలీ, భూ పోరాటాలు నడిపిన అమలజీవి అంజయ్య మే 12న చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలన్నారు. మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశం నర్సింహ మాట్లాడుతూ, నేటికీ అనేక మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదలు సెంట్ భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చౌటుప్పల ప్రాంతంలో సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు నూతన పాస్ బుక్కులు లేకపోవడంతో అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేసినారు.



ఇండ్లు, ఇండ్ల స్థలాలు కూడా నేటికీ చాలామందికి లేవని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా ఇల్లు లేని ప్రతి పేదవారికి రాజకీయాలకతీతంగా ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి నర్సింహ సూచించారు.భూమి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ - పాలకుల వైఖరి “ పై సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వము పాల్గొంటున్నారని ఈ సదస్సులో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఇంకా ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొయే యాదయ్య, మానే సాలయ్య, రాపోతు పద్మ, మండల ఉపాధ్యక్షులు మీసాల శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి చింతల సుదర్శన్, మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు, జంగం అంజయ్య, గువ్వల చంద్రయ్య, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇడ్లు

**మాజీ ఎంపీపీ గంగారం**



**గంగారం తెలంగాణ సేన :** గంగారం మండలం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని గంగారం మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సువర్ణపాక సరోజన జగ్గారావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకంలో ఇళ్లనిర్మాణం కోసం ఇందిరమ్మ కమి టీలు సూచనలు, నిబంధనలు ప్రకారం సర్వే పరిశీలన చేసి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు సూచించారు. గంగారం మండలం లో ఇందిరమ్మ ఇల్లు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కమిటీ సూచనలు, నిబంధనలు ప్రకారమే పంచాయతీ రాజ్, హౌసింగ్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని గంగారం మాజీ ఎంపీపీ అన్నారు. ఆలా కాకుండా లబ్ధిదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# టెర్రరిజానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే ఏ చర్యల కైనా మద్దతు :ఎంపీ చామల



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 7 :** టెర్రరిజానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్ట బోయి ఏ చర్యల కైనా, రాజకీయాలకు అతీతంగా సంపూర్ణ మద్దతు ఇస్తామని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా బుధవారం భారత దేశ సైనిక దళాలు 9 పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడిని మద్దతు పలుకుతూ స్వాగతించారు. ప్రభుత్వానికి, సైనిక దళాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. టెర్రరిస్టుల స్థావరాలపై జరుగుతున్న దాడులు భవిష్యత్తులో భారత్ వైపు కన్నెత్తి చూడకుండా తగిన రీతిలో సమాధానం చెప్పాల్సిన సమయం అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే దేశాలకు గుణపాఠం కావాలి అని భారత సైన్యం చేస్తున్న దాడులకు దేశానికి సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సమస్యలను దృష్టికి తీసుకురావాలి

**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 7 :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.గంధమల్ల గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా అయిన (కొనుగోలు తూకం చేసిన) సంచులను మిల్లులకు తరలించకుండా , లారీలు రానందున గత నాలుగు రోజులుగా , నింపిన సంచులు ఎక్కడికక్కడే పేరుకుపోయినట్లు గ్రామ రైతులు సమాచారం ఇవ్వగా వెంటనే చైర్ పర్సన్ అక్కడికి చేరుకొని, కేంద్రాన్ని పరిశీలించిన సంబంధిత అధికారులతో మాట్లాడి లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయం లో ఎలాంటి సమస్యలు ఏర్పడినా తమ దృష్టికీ తీసుకురావాలని రైతులకు , నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కేంద్ర నిర్వాహకులు , రైతులు , హమాలీలు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సిలో మండల ద్వితీయ తృతీయ ర్యాంకు లు సాధించిన చింతల హాసిని, పెంట శృతి లకు ప్రోత్సాహకం అందజేత



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 7 :** రాజపేట మండల స్థాయిలో ఎస్ ఎస్ సి 2024 - 25 సంవత్సరంలో రెండవ, మూడోవ ర్యాంకు దక్కించుకున్న చింతల హాసిని, పెంట శృతి లను ప్రోత్సాహకం అందజేశారు. బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద స్వాతి చికెన్ సెంటర్, ఎన్.వి. కన్వెన్షన్ హాల్ యాజమాని నమిల కేదారి ఒక్కొక్కరికీ రెండు వేల రూపాయల పారితోషికం ఇచ్చి , వారిని ఘనంగా సత్కరించి, స్వీట్లను తినిపించారు. సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. చింతల శ్వేత సత్యనారాయణ కుమార్తె అయిన హాసిని , పెంట సుజాత రమేష్ కుమార్తె పెంట శృతి లు అత్యుత్తమ ర్యాంకులు పొందడం సంతోషకరమైన విషయం అన్నారు. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి 548,547 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాలను లను దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తు లో చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కు, సమాజానికి మంచి పేరు తో లక్ష్యసాధనలో ముందుకెళ్లాలని కోరుకుంటూ. విద్యలో రాణించిన వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రం పాండు, కృష్ణ, ఠాకూర్ కిషన్ సింగ్, ఐరేని నవీన్, స్వామి, సంగెం మధు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



**నకిరేకల్ ,విశాలభారతి :** శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు వాసవి మాత దేవాలయ ట్రస్టు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత తో పాటు శ్రీ గణపతి శ్రీ నగేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు సామూహిక అభిషేకాలు చేశారు అనంతరం వైశ్య భవన్ లో స్థానిక మెయిన్ సెంటర్లో జయంతి సందర్భంగా అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయ ట్రస్ట్ సభ్యులు బ్రహ్మదేవర లక్ష్మయ్య బ్రహ్మదేవర పద్మ నకిరేకల్ మండల పట్టణ యువజన మహిళా విభాగం అధ్యక్షులు గజ్జల రామకృష్ణ వీరవెల్లి రఘునాథ్ కందగట్ల సంతోష్ రేపాల కళ్యాణి పట్టణం మాజీ అధ్యక్షుడు వీర్లపాటి నరసింహారావు తోపాటు ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మే 10వ తేదీ లోగా తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి

**రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండల స్థాయి బ్యాంకర్ ల సమావేశాలు**

**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ జినుకుల శ్యాంసుందర్**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 7 :** మే 10వ తేదీ లోగా తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ జిలుకుల శ్యాంసుందర్ సూచించారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక , బ్యాంకు లింకేజ్ ప్రక్రియలను సమీక్షించేందుకు జిల్లాలోని వివిధ మండలాలలో మండల స్థాయి బ్యాంకర్ ల సమితి సమావేశాలు నిర్వహించారు.సమావేశంలో శ్యామ్ సుందర్ పథకం మార్గదర్శకాలను వివరించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీవో లు), మున్సిపల్ కమీషనర్ లు, బ్యాంక్ మేనేజర్లు పరస్పర సమన్వయంతో పని చేయాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుల డెస్క్ వెరిఫికేషన్‌ను ఎంపీడీవో లు మున్సిపల్ కమీషనర్ లు సమగ్రంగా పూర్తి చేసి వెంటనే సంబంధిత బ్యాంకర్ ల కు సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ మరియు మైనారిటీల సంక్షేమ అధికారి యాదయ్య మాట్లాడుతూ, బ్యాంకులు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమీషనర్ లు సమన్వయంతో పని చేయాలని, బ్యాంకులకు పంపిన జాబితాలను పరిశీలించి దినసరి పురోగతి నివేదికలను ఎంపీడీవో ల ద్వారా ప్రధాన కార్యాలయానికి అందించాలని ఆదేశించారు.ఈ సమావేశాల్లో అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూర్, మోత్కూర్, చౌటుప్పల్, నారాయణపూర్, రామన్నపేట్, వలిగొండ మండలాల ఎంపీడీవో లు, మున్సిపల్ కమీషనర్ లు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. శివరామకృష్ణ, వంశీ బ్రాంచ్ మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే పర్యటన

**ముధోల్:07మే(తెలంగాణసేన న్యూస్.) :** ముధోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పర్యటించనున్నట్లు మండల బీజేపీ అధ్య క్షులు కోరి పోతన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంటలపై అవగాహన సదస్సు ను కార్యక్రమాన్ని చేపట్టింద న్నారు. దీంతో రైతుల ముంగి ట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్ర మానికి ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలతో కలిసి ఎమ్మెల్యే రామా రావు పటేల్ మండలంలోని వెంకటా పూర్ గ్రామంలో ఉదయం 9గంటలకు పర్యటించను న్నారు. అదేవిధంగా బ్రహ్మన్ గావ్ గ్రామంలో ప్రొద్దుతిరుగు డు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మె ల్యే చేతులమీదుగా ప్రారంభిం చడం జరుగుతుందన్నారు.కా వున బీజేపీ సీనియర్ నాయకు లు, మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీలు, బీజేపీ బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు సకా లంలో హాజరు కావాలని కోరారు.

# జై వై జి ఫౌండేషన్ పదిలో జిల్లా మొదటి స్థానం విద్యార్థికి ప్రోత్సాహకం

**ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి 10 ఆర్థిక సహాయం**

**విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డికి అభినందనలు**

**ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త ,బి ఆర్ ఎస్ జిల్లా యువ నాయకుడు జడల యశిల్ గౌడ్**





**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 6 :** జిల్లాలో పది ఫలితాలలో మొదటి స్థానం తో, ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి జై వై జి ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, బి ఆర్ ఎస్ యువ నాయకుడు జడల యశిల్ గౌడ్ ప్రోత్సాహకం అందజేశారు.మంగళవారం భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్ కు చెందిన ఎం. అక్షయ ను శాలువాతో సత్కరించి ,పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థులు పై చదువుల కొరకు ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని సందర్భంగా తెలిపారు. హై స్కూల్ కరస్పాండెంట్ పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బుద్ధుని బోధనలు అనుసరణీయం

**బౌద్ధ బిక్షువు ధమ్మ సాగర్**



**ముధోల్:మే 07:తెలంగాణ సేన న్యూస్ :** ప్రపంచానికి శాంతి అహింసాయుత మార్గాన్ని చూపిన బుద్ధుని బోధనలు అనుసరణీయమని ధమ్మసాగర్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని అంబేద్కర్ నగర్లో ఉపాసకులు నాగ్సేన్ నారాయణ వాగ్మారే శ్రామినేర్ ధమ్మదీక్ష చేపట్టిన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాసకులకు త్రిశరణ పంచశీలను ఉపదేశించారు. ఉపాసకులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రామినేర్ దీక్షాపరులు దీక్షలు నేర్చుకున్న అంశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రత్యక్షంగా బుద్ధుని బోధనలు తెలుసుకోవడానికి దీక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మానవునికి మానవత్వంతో జీవించే శిక్షణ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ భిక్షువు సంఘరత్న, భారతీయ బౌద్ధమహసభ ఉత్తర తెలంగాణ సంస్కార్ విభాగము ఉపాధ్యక్షులు అబ్బారావు వాగ్మరే, సౌ%శీ%రక్షణ్ విభాగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ వాగ్మారే, రామారావు వాగ్మరే, రామ్ చందర్ జంగ్మే గంగాధర్ శృంగారే, అశోక్ వాగ్మరే, సమతా సైనికులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 08 - 05 - 2025

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 7 :** దేశంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ,మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లాలోని పోచంపల్లి లో సమ్మె జయ ప్రదానికి సన్నాహక సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.అల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జరిగే సమ్మె హక్కులను సాధన ,పలు ఉద్యమాలతో డిమాండ్ చేస్తున్న అంశాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చేందుకు కార్యక్రమం అన్నారు. గనబోయిన వెంకటేష్, గోడల్ల భూషణ్, పబ్బు యాదయ్య, చేరాల లింగయ్య, కొండమడుగు సత్తయ్య ఇతర కార్మిక సంఘాల నాయకులు.

## భువనగిరికి చెందిన దర్గాయి హరిప్రసాద్ కు దళిత రత్న

**ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా స్వీకారం**

**దళితుల సమస్యల పై పోరాటానికి గుర్తింపు అవార్డు దర్గాయి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 7 :** భువనగిరి పట్టణానికి చెందిన దర్గాయి హరిప్రసాద్ కు, ప్రభుత్వం దళిత రత్న అవార్డును అందజేసింది. బుధవారం హైదరాబాదులోని సంక్షేమ భవన్ ,సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం చేతుల మీద గా స్వీకరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు హరి ప్రసాద్ కు ప్రకటించారు. రెండు దశాబ్దాలకు పైగా అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తూ పని చేస్తున్నందున అత్యుత్తమ వ్యక్తులను గుర్తించిందని అందులో తనకు అవార్డు రావడం గర్వంగా ఉందని దర్గాయి హరిప్రసాద్ తెలిపారు. అవార్డు ఎంపిక ఆశీస్సులు అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం ,పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ నాయకులు పడిగెల ప్రదీప్ కుమార్ ,దాసరి మధు అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మీ సేవ వెలకట్టలేనిది



**నర్సంపేట తెలంగాణ సేన :** గత పది రోజుల నుండి ఎక్కువ రాత్రి వేళలో గాలి దుమారాలు వర్ష బీభత్సం కరెంటు లైన్లు తెగిపడడం పెద్ద పెద్ద వృక్షాలు కూలడం... ఇవన్నీ ఈ మధ్య బాగా జరుగుతున్నాయి. రాత్రి అనక అహర్నిశలు నిద్ర లేమి లేకుండా విద్యుత్ సరఫరా ప్రజలకు అందుబాటులో ఉండి.. పనిచేస్తున్న ట్రాన్స్కో అధికారులకు ఇతర సిబ్బందికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపిన నర్సంపేట పట్టణం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్.

## కాంగ్రెస్ సర్కార్ చేతకానిది మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**హన్మకొండ తెలంగాణ సేన :** నిధులు, ఆర్థిక స్థితి బాగాలేదంటూనే కాంగ్రెస్ నాయకులు కుంభకోణాలకు, అవినీతికి పాల్పడుతున్నారు.అన్ని శాఖల్లో అవినీతికి పాల్పడుతూ... నేడు అన్నదాతలను కాంగ్రెస్ మోసం చేస్తోంది.రైతు పండించిన పంటల అమ్మకాల్లోనూ అవినీతికి పాల్పడుతూ... నష్టాల్లో కూరుకుపోయిన రైతులు గాలి మాటలు... చేతి వాటాలు...గాలిలో వచ్చారు... ఏసీల్లో రివ్యూలు పెట్టారుఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోల్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయన్నారు... కానీ గ్రేడింగ్ మిషన్లు, టార్పాలిన్లు, మ్యాచర్ మిషిన్లు, కాంటా మిషన్ల కొనుగోళ్లకు సంబంధించిన టెండర్లను తెలంగాణ ఆగ్రోస్ కార్పొరేషన్ ఇప్పుడు పిలిచింది..కాంగ్రెస్ మంత్రులు గాలిలో తిరుగుతూ గాలి మాటలు చెబుతున్నారు.ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడు తున్నది.ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు కల్లాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.ధాన్యం కొనుగోలు పరికరాల టెండర్లలలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు కుంభకోణాలకు పాల్పడుతున్నారు.కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని చెప్పుకునే ప్రభుత్వం అందుకు సంబంధించిన పరికరాల కొనుగోలు టెండర్లను ఆలస్యంగా ప్రారంభించడమే కాకుండా అవినీతికి పాల్పడుతున్నారుకాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ఇతర రాష్ట్రాల ధాన్యం దిగుమతి జరుగుతుంది.బోనస్ కోసం ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యాన్ని తీసుకువస్తూ ప్రభుత్వానికి అమ్ముతున్నారు.రైతులకు బోనస్ ఎగువేత కోసం కొనుగోలు ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారు.రైతులకు అన్యాయం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారు.సిసిఐ త్తికొనుగోలులో జరిగిన అక్రమాల పైన స్థానిక ఎమ్మెల్యే లు మంత్రులు ఎందుకు స్పందించడం లేదు ఇందులో మీ హస్తం ఉన్నట్లు భావించవచ్చునా సీసీఐ పత్తికొనుగోలులో జరిగిన మూడు వేల కోట్ల కుంభకోణం పైన రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది.ధాన్యం కొనుగోలులో రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద బుధవారం గజ్వేల్ ప్రభుత్వ పాఠశాల 1984 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఎవరు వడదెబ్బ బారిన పడకుదని సదుద్దేశంతో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో బుధవారం నాడు అంగడి జరుగుతుంది కావున ఇతర గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి తమ కు అవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తారు కాబట్టి వారికి వడ దెబ్బ తగలకుండా అంబలి పంపిణీ కార్యక్రమం చేపట్టామని అన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన పూర్వ విద్యార్థుల ను అభినందిస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో మున్ముందు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి,లయన్ నేతి శ్రీనివాస్, ఉమాదేవి, భ్రమరాంబ సుచరిత, ఎన్ సీ శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీనివాస్, జగ్గయ్య గారి శ్రీనివాస్, రాందాస్ గౌడ్, తోట బిక్షపతి, గుంటుకు యాదగిరి, దూబకుంట లక్ష్మణ్, నర్సింలు, నేతి వేణుగోపాల్, ఓబుల్ రెడ్డి, గందె రమేష్, శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి, కృష్ణవేణి, జ్ఞానేశ్వర్, గౌరీశెట్టి శ్రీనివాస్,1984 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులుశ్రీ భేరి నరసింహులు యాదవ్ గారి దశదినకర్మ శ్రద్ధాంజలి ఘటించిన పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్



**వికారాబాద్ జిల్లా తెలంగాణ సేన న్యూస్ :** పరిగి నియోజకవర్గం పూడూరు మండల్ మిట్ట కంకల్ గ్రామం కీర్తిశేషులు శ్రీ బేరి నర్సింలు యాదవ్ గారి దశదినకర్మ పాల్గొన్న పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరి రామచంద్ర యాదవ్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ బేరి నరసింహులు యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి తెలిపారు. మా అన్న కీర్తిశేషులు శ్రీ భేరి నరసింహులు యాదవ్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. వారు ఏ లోకానున్న చల్లగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కుమారుడు బేరి అనంతయ్య యాదవ్, బేరి వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు గ్రామ పెద్దలు యువజన నాయకులు మహిళా సోదరీమణులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మజీద్ పల్లి గ్రామ జెడ్పిహెచ్ఎస్ 2006 2007 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని, కష్ట సుఖాలను పంచుకున్నారు, ఇకనుండి ప్రతి సంవత్సరం ఒకచోట కలుసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు,అనంతరం చిన్ననాడు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులకు సన్మానించి జ్ఞాపిక అందజేశారు, చాలా రోజుల తర్వాత అందర్నీ ఒక చోట చేర్చి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుకు సహకరించిన స్నేహితులకు, అభినందనలు తెలిపిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు.

# విఘ్నేశ్వర కోకోనట్ షాప్ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ విఘ్నేశ్వర కోకోనట్ షాప్ యజమాని నరసింహారావు నాగమణి దంపతుల సౌజన్యంతో గజ్వేల్ నల్లవాగుగడ్డ హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా నరసింహారావు నాగమణి దంపతులు మాట్లాడుతూ మా పెళ్లి రోజు సందర్భంగా హనుమాన్ దీక్ష స్వాములకు అన్నప్రసాదం అందజేయడం సంతోషంగా ఉందని అందరికీ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు,హనుమాన్ మాల ధారణ వల్ల సంపూర్ణ ఆరోగ్యం, కోరిన కోర్కెలు నెరవేరుతాయని అన్నారు.

# ఊట్కూరు లో తాగు నీటి కోసం 30 లక్షలు నిధులు మంజూరీ చేయాలి

**జిల్లా కలెక్టర్ కు లేఖ రాసిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి.**



**శాలిగౌరారం మే. 7 తెలంగాణ సేన :** శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామం లో తాగు నీటి సమస్య పరిష్కారానికి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ కి పంపిన లేఖ లో పేర్కొన్నారు. ఊట్కూరు గ్రామంలో తాగు నీటి కి ప్రజలు అల్లాడుతున్నారని, భూ భారతి చట్టం అవగాహన సదస్సు లో గ్రామస్థులు ఖాళీ బిందెల తో నిరసన తెలిపారని, వెంటనే వారి దాహర్తిని తీర్చడానికి జిల్లా మినరల్ ఫండ్ గ్రాంట్ నుండి 30 లక్షలకు బడ్జెట్ మంజూరీ చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. తక్షణమే నిధులు మంజూరీ చేసి గ్రామస్థులకు కృష్ణా తాగు నీటిని అందించాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## పి హెచ్ డి పట్టా పొందిన మన గజ్వేల్ యువకుడు ఎండి కలీముల్లా

**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన ఏం డీ కలీముల్లా హాసన్.**

**తెలంగాణ సేన న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కామర్స్ విభాగంలో కామర్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఎస్ వి సత్యనారాయణ ఆధ్వర్యంలో %+ఎవీజ% పరిధిలో గృహాల ఘన వ్యర్థ నిర్వహణపై ప్రజల అవగాహన, దృక్పథం మరియు ప్రవర్తన అంచనా అనే అంశం పై పరిశోధన చేసి పి హెచ్ డి డాక్టరేట్ పట్టా పొందారు ఈ సందర్భంగా గజ్వేల్ లో బుధవారం కరిముల్లా కుటుంబ సభ్యులు చాలా గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు,మిత్రులు ప్రశంసిస్తూ సంబరాలు చేసుకున్నారు.యువతకు ,విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూ ఇంకా మరెన్నో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

# న్యాయవాది పోలె విష్ణుకు సన్మానం

**దేవరకొండ, తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయవాది పోలే విష్ణు స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులు అయి మొదటి సారి దేవరకొండలో ఏకే లా అసోసియేషన్ కార్యాలయానికి వచ్చారు.ఈ సందర్భంగా ఏకే లా అసోసియేషన్ చైర్మన్ న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ వారికీ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా దేవరకొండ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా వస్కుల శ్రీనివాస్ నూతనంగా నియమితులు అయిన సందర్భంగా వారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నీరసనమెట్ల సుందరయ్య, ఇరిగి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.


## యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలి

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**



**తెలంగాణ సేన :** గతంలో ఎన్నడూ లేని విధంగా యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు చైర్మన్ ను నియమిస్తున్నందున బీసీలకు అవకాశం కల్పించాలని సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గారికి వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో సర్పంచ్ నుంచి మంత్రుల వరకు కేవలం ఒకే కులానికి చెందినవారు ఉంటున్నారని బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే ఉపయోగించుకుంటున్నారని కనీసం దేవస్థాన చైర్మన్ పదమైన బీసీలకు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ చంద్రమోహన్ రాయ్ పాల్గొన్నారు

# అసమాన పరాక్రమశాలి అల్లూరి



భరతమాత దాస్యశృంఖలాలను ఛేదించడానికి జాతి యావత్తూ అహింసే పరమధర్మమని ప్రగాఢంగా విశ్వసించిన తరుణంలో, దానికి భిన్నంగా సంపన్నులైన బ్రిటిష్ పాలకులపై విలక్షణమైన రీతిలో సాయుధ పోరాటం జరిపిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు. విశాఖ, గోదావరి ఏజెన్సీ ఏరియాల్లో నాగరికతకు దూరంగా బతుకుతున్న ఆదివాసీలను సంఘటితపరచి, వారిలో దేశభక్తిని రగిల్చి సాయుధులుగా తీర్చిదిద్ది, బ్రిటిష్ ప్రభుత్వంపై సమరశంఖాన్ని పూరించిన మన్యం వీరుడు ఆయన.జాతీయోద్యమంలో మహాత్మాగాంధీ సారథ్యంలో సాగిన అహింసామార్గ స్వాతంత్ర్య పోరాటం ఒక ఎత్తు, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి యోధులు సాగించిన పోరాటాలు మరో ఎత్తు. జాతీయ కాంగ్రెస్ పార్టీకి సమాంతరంగా జరిపిన ఈ మహనీయుల పోరాటాలు బ్రిటిష్ వారిని తరిమికొట్టడంలో కీలక భూమిక పోషించాయి. సీతారామరాజు నేతృత్వంలో సాగిన మన్య విప్లవం ప్రపంచంలోకెల్లా శక్తివంతమైన మహాసామ్రాజ్యాన్ని గడగడ లాడించింది. రెండున్నరేళ్ల పాటు బ్రిటిష్ వారిపై అవిశ్రాంత పోరాటం చేసి వారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన అసాధారణ వ్యక్తి అల్లూరి.1897, జూలై 4న విశాఖ జిల్లా పాండ్రంకిలో జన్మించిన రామరాజు, చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయాడు. ఫోర్త్‌ఫారం మధ్యలోనే చదువు ఆపేశాడు. పదిహేడేళ్ల వయసులో మిత్రుడు పేరిచర్ల సూర్యనారాయణరాజుతో కలిసి జయపురం, బస్తర్ వంటి మన్యం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించాడు. ఈ యాత్రలోనే ఆయనలో విప్లవబీజాలు మొలకెత్తాయి. అమాయక గిరిజనులు పరాయి పాలనలో పడుతున్న పాట్లను చూసి చలించిపోయి, అసమాన లక్ష్యాన్ని తలకెత్తుకున్నాడు. కనీస సదుపాయాలు లేని మన్యం ప్రాంతాన్ని కార్యక్షేత్రంగా ఎంచుకున్నాడు. గుర్రపు స్వారీ నుంచి ఆయుధ ప్రయోగం వరకు పలు విద్యల్లో ఆరితేరాడు. తల్లికి చెప్పకుండా ఇల్లు వదిలి దేశాటన చేశాడు.పోలీసులు, అటవీ అధికారుల దౌర్జన్యాలతో తల్లడిల్లుతున్న మన్యం ప్రజలను సమాయత్తపరచడం ఆరంభించాడు. ఒక పక్క బ్రిటిష్ వారితో పోరాటం చేస్తూనే మరోపక్క మన్య ప్రజల్లో మద్యపానం వంటి దురలవాట్లను రూపుమాపాడు. ప్రభుత్వ న్యాయస్థానాల గడప తొక్కవద్దని, పంచాయతీ కోర్టు కేంద్రాలను ఐదారు గ్రామాల్లో నెలకొల్పి రోజుకో కేంద్రానికి వెళ్లి అక్కడ వ్యాజ్యాలను విచారించి స్థానికుల సమక్షంలో తీర్పు చెప్పేవాడు.బ్రిటిష్ సైన్యాన్ని సమర్థంగా ఎదిరించి పోరాడాలంటే అల్లూరి సైన్యానికి తుపాకులు సమకూర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అందుకే 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్‌స్టేషన్‌పై 300మంది అనుచరులతో దాడి చేశాడు. ఆయుధ సంపత్తిని స్వాధీనం చేసుకుని వాటి వివరాలను పోలీస్‌స్టేషన్ డైరీలో నమోదు చేసి సంతకం చేశాడు. తాను చేయదలచుకున్న దాడి గురించి ముందుగానే మిరపకాయ టపా ద్వారా శత్రువుకు సమాచారం పంపి, అదే సమయానికి దాడి చేసేవాడు. ఆగస్టు 23, 1922న కృష్ణదేవీపేట, 24న రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లపై దాడి చేసి ఆయుధ సంపత్తిని కొల్లగొట్టడం బ్రిటిష్ పాలకులను ఉక్కిరిబిక్కిరి చేసింది. మరోవైపు ఈ సమాచారం దేశమంతా వ్యాప్తి చెంది దేశభక్తుల రక్తం ఉప్పొంగేలా చేసింది.గంటందొర, మల్లుదొర వంటి యోధులతో దళాలను ఏర్పాటు చేసుకున్నాడు. ఆయుధ సంపత్తిని కొల్లగొట్టడం, సమాచార వ్యవస్థలను ధ్వంసం చేయడం వంటి యుద్ధ వ్యూహాలను ఆలస్యంగా గ్రహించిన బ్రిటిష్ ప్రభుత్వం, అప్పటి గుంటూరు కలెక్టర్ రూథర్‌ఫర్డ్‌ను రంగంలోకి దింపింది. ఆయన నేతృత్వంలోని 700 మంది సాయుధ పోలీసులు మన్యం ప్రాంతాన్ని జల్లెడ పట్టసాగారు. ఇరువర్గాలకు జరిగిన పోరులో అల్లూరి విప్లవ సైన్యం విజయం సాధించింది. ఆ తర్వాత దామనల్లి ఘాట్ వద్ద జరిగిన పోరులో ఇద్దరు బ్రిటిష్ సైనికులు మృతి చెందడం ఆంగ్లేయులను కలవరానికి గురి చేసింది. ఈ క్రమంలో విప్లవాన్ని నిలువరించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం కుయుక్తులకు తెరలేపింది. విప్లవకారులకు సహాయపడే వారిని కఠినంగా శిక్షించింది. అమాయక ప్రజలను తీసుకెళ్లి హింసించి, కఠిన శిక్షలను విధించింది. తన కారణంగా అమాయక ప్రజలు నరకయాతన పడడాన్ని ఇష్టపడని రాజు బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోవాలనుకున్నాడు. 1924, మే 7వ తేదీన మంప గ్రామంలో సీతారామరాజును బ్రిటిష్ బలగాలు నిర్బంధించాయి. మేజర్ గుడాల్ జరిపిన కాల్పులకు ఆయన నేలకొరిగాడు.కొంతమంది చేసిన త్యాగం, చూపిన తేజం, అందించిన స్ఫూర్తి శతాబ్దాల పాటు జ్ఞాపకాలలో నిలిచిపోతుంది. అలాంటి చరిత్రలో చెరగని పేరు అల్లూరి సీతారామరాజు. 27 ఏళ్ల జీవితం, కానీ శతాబ్దాలను తాకే ప్రభావం. ఆయన్ను స్మరించే ప్రతి మనసులో ఆయన ఆశయం ఇంకా గర్జిస్తూనే ఉంటుంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 07 - 05 - 2025

# ఆడవాళ్లలోనే ఆ ముప్పు



పురుషులతో పోలిస్తే మహిళల్లో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువని అనేక అధ్యయనాలు తేల్చాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌తోపాటు యురోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ సంస్థ కూడా.. ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి. ఆధునిక జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. మహిళల్లో ఈ హృద్రోగ కేసులు పెరుగుతున్నాయి. వయసు పైబడటం, హార్మోన్ల ప్రభావం అతివల గుండెను బలహీనపరుస్తున్నాయి. అధిక రక్తపోటు, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక రుగ్మతలు.. మహిళల్లో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నదట. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల రక్త నాళాలు దెబ్బతింటాయి. ఫలితంగా రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడి స్ట్రోక్ వచ్చే అవకాశం పెరుగుతుంది. 55 ఏళ్లు దాటినవాళ్లలో గుండెజబ్బుల ముప్పు ఎక్కువగా ఉంటున్నదట. మెనోపాజ్ సమయంలో వచ్చే హార్మోన్ మార్పుల వల్ల.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ లెవెల్స్ తగ్గడం కూడా.. రక్తనాళాల్లో వాపు, అధిక రక్తపోటుకు కారణం అవుతుంది. ఇక.. పురుషులతో పోలిస్తే మహిళల రక్త ధమనులు ఇరుకుగా ఉంటాయట. ఫలితంగా వారిలో బీపీ పెరిగి.. గుండెపోటుకు దారి తీస్తుంది. వీటితోపాటు ఊబకాయం, మానసిక ఒత్తిడి, నిరాశ వంటివి కూడా ఆడవాళ్లలో హార్ట్ ఎటాక్స్ రావడానికి కారణం అవుతున్నాయి. అలాగే బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్, గర్భధారణ సమస్యలు లాంటి పరిస్థితులు కూడా.. గుండె జబ్బుల ప్రమాదానికి దోహదం చేస్తున్నాయి.

### లక్షణాలు వేరుగా..

పురుషులతో పోలిస్తే.. మహిళల్లో గుండెపోటు లక్షణాలు వేరుగా ఉంటున్నాయని హృద్రోగ నిపుణులు అంటున్నారు. సాధారణంగా ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, వికారం, తల తిరగడం, చలి చెమటలు పట్టడం.. కామన్‌గా కనిపించే లక్షణాలు. వీటితోపాటు ఆడవాళ్లలో మెడ, దవడ, గొంతు, కడుపుతోపాటు వీపుసహా వివిధ భాగాల్లో నొప్పిలాంటి లక్షణాలు ఉంటున్నాయట. వాంతులు, వికారం వంటివీ కనిపిస్తున్నాయట. అందుకే, ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# అధిక బరువును తగ్గించే సూపర్ ఫుడ్స్ ఇవి తప్పక తినండి



అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటారు. కానీ బరువు తగ్గలేకపోతుంటారు. బరువు తగ్గడం కోసం డైట్ పాటించడం, యోగా లేదా వ్యాయామం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే కొందరు ఎంత చేసినా బరువు తగ్గడం లేదని వాపోతుంటారు. కానీ అలాంటి వారు ఇప్పుడు చెప్పబోయే పలు ఆహారాలను తరచూ తింటుంటే దాంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ ఆహారాలు మీ శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండే కొవ్వు కరుగుతుంది. ఇక అధిక బరువును తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి పూట నీటిలో ఖర్జూరాలను నానబెట్టాలి. గుప్పెడు మోతాదులో తీసుకుని నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. ఇలా ఖర్జూరాలను ఉదయమే తింటుంటే శక్తి లభించడమే కాదు మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చయి బరువు తగ్గుతారు. ఉదయం ఖర్జూరాలను తినడం వల్ల బరువు తగ్గవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి కనుక చలికాలం తింటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అధిక బరువును తగ్గించడంలో బాదంపప్పు, వాల్ నట్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. బాదంపప్పు, వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి అనేక రకాలుగా మనకు ఉపయోగపడుతాయి. శరీర మెటబాలిజంను పెంచి అధిక బరువును తగ్గిస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. కనుక బాదం పప్పు లేదా వాల్ నట్స్‌ను గుప్పెడు మోతాదులో తీసుకుని రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా అధికంగానే లభిస్తాయి. ఇతర దుంపలకు ఇది పూర్తిగా భిన్నమైందని చెప్పవచ్చు. ఇతర దుంపలు బరువును పెంచుతాయి. కానీ చిలగడదుంపలు బరువును తగ్గిస్తాయి. ఎందుకంటే ఈ దుంపల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. అలాగే అటుకులతో చేసిన ఆహారం తింటున్నా కూడా బరువు తగ్గవచ్చు. ఇవి తేలిగ్గా జీర్ణమవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. నిమ్మజాతికి చెందిన పండ్లను తినడం వల్ల కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకుంటే బరువును తగ్గించుకోవడం ఎంత మాత్రం కష్టం కాదు. చాలా సులభంగానే కొవ్వును కరిగించుకోవచ్చు.

# విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు ఓ పెట్టుబడి

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లతోపాటు సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

# నమ్మిన ప్రజలను నట్టేట ముంచి పండుగలా!



ఓ ఊరిలో పాముకాటుతో ఒకాయన చనిపోయాడట. కొందరు సావు కాడికిపోయి.. 'పాము ఏడ కరిచింది? కన్ను కింద కరిచిందా.. ఇంకా నయం కన్ను మీద కరవలేదు. కన్నుపోతుండె' అని వారు అన్నరట. మనిషే సచ్చిపోయిండు. ఇక పాము ఏడ కరిస్తే ఏంది? ఆడ కరిస్తే కన్ను పోతుండె.. ఈడ కరిస్తే కాలుపోతుండె అనడంలో అర్థం ఉందా? కేసీఆర్ అప్పట్లో చెప్పే ఈ కథ లెక్కనే ఉన్నది కాంగ్రెస్ పాలకుల పనితీరు. ఇంకా చెప్పాలంటే సంపినోడే సావుకాడికి పోయి సావు దప్పు కొట్టినట్టు ఉంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ పాలమూరును నిర్లక్ష్యం చేసిందే కాంగ్రెస్ పార్టీ. పక్కనే కృష్ణా నది ప్రవహిస్తున్నా సాగు నీళ్లు అందించలేని అసమర్థత కాంగ్రెస్ పాలకులది. ఉమ్మడి ఏపీని 40 ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రాజెక్టులు నిర్మించి పాలమూరుకు నీళ్లివ్వలేకపోయింది. ఏటికేడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని సాగదీసే చరిత్ర ఉన్న హస్తం పాలకులు నేడు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోతున్నారు. నాటి కాంగ్రెస్ పాలకుల చేతకాని పాలనే పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు తెచ్చిపెట్టింది. నేటి పాలకులు కూడా అదే బాటలో నడుస్తున్నారు. అంతేకాదు, 'పాలమూరు మాదిగలు దప్పులు కొట్టాలె.. మనది మాదిగల జిల్లా' అంటూ ముఖ్యమంత్రి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఎన్ని జన్మలెత్తినా కాంగ్రెస్ పార్టీ పాలమూరుకు చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తం లభించదు. సకలజనుల వనరులను సర్వనాశనం చేసి, జలహారతులిచ్చి 'మా నీళ్లు తీసుకుపోండి' అని నీళ్ల దోపిడీకి సహకరించిన పార్టీ మళ్లీ అందలమెక్కడం మన ఖర్మ. నాటి పరాయి పాలనలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి, జల వనరులు సృష్టించిన మనీషి కేసీఆర్. సాగు, తాగునీరు అందించడమే కాకుండా రైతుబంధు ఇచ్చి రైతన్నల మోములో చిరునవ్వులు పూయించింది కేసీఆర్ సర్కార్. కేసీఆర్ హయాంలో పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో గ్రామ దేవతలను కొలుస్తూ దాదాపు 40 ఏండ్ల తర్వాత పెద్దావర పండుగను రైతాంగం ఘనంగా జరుపుకొన్నది. ఆ సంబరాలు ఎంతో కాలం ఉండవంటూ మార్పు అనే పేరుతో వచ్చిన కాంగ్రెస్ సకల విధ్వంసాలు సృష్టిస్తున్నది. ఆనాటి రోజులు తెస్తామని చెప్పినట్టే నాటి నిర్లక్ష్యపు పాలన మళ్లీ తీసుకొచ్చింది నయవంచక కాంగ్రెస్. తాను పాలమూరు బిడ్డనని, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తానని చెప్పి ఉన్న ప్రాజెక్టును పడావు పెట్టిన్రు. అంతేకాదు, నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పేరుతో సగం పాలమూరును మళ్లీ ఎడారి చేసే ప్రయత్నం చేస్తున్నారు. రైతాంగాన్ని సకల విధాలుగా ధ్వంసం చేసి రైతు పండుగలంటూ హడావుడి చేస్తున్నారు. అసలెందుకు రైతు పండుగలు జరుపుతున్నట్టు? పచ్చబడ్డ పాలమూరును ఎండబెట్టినందుకా? జాతీయ హోదా తీసుకొస్తానని చెప్పి ప్రాజెక్టును పడావు పెట్టినందుకా? రైతు భరోసా ఇస్తనని చెప్పి కనీసం రైతుబంధు ఇవ్వలేకపోతున్నందుకా? బోనస్‌ను బోగస్ చేసినందుకా? పాలమూరు బిడ్డకు ఒకింత ప్రేమ ఎక్కువ ఉంటదని నమ్మిన ప్రజలను నట్టేట ముంచినందుకా? పండుగలను దండుగ చేసి ప్రచార ఆర్భాటాల కోసం పండుగలు చేస్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. పుట్టిన గడ్డకు సేవ చేసే అవకాశం కోసం చాలామంది ఎదురుచూస్తుంటారు. కానీ, పాలమూరు బిడ్డ మాత్రం వచ్చిన అవకాశాన్ని కృష్ణానది పాల్జేశారు. ఈ ఏడాదికాలంలో పాలమూరుకు ఒరిగిందేమిటి? ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు మానుకొని, పాలనపై దృష్టిపెడితే కనీసం పాలమూరు ఆత్మగౌరవాన్ని నిలబెట్టినవారు అవుతారు.

# నచ్చినోళ్లపైనే దోమల దాడి



రాజమౌళి సినిమాలో.. విలన్‌ను టార్గెట్ చేసిన 'ఈగ'ను తెగ ఎంజాయ్ చేశాం! ఆ 'ఈగ'కు మేమేం తక్కువ కాదంటున్నాయి దోమలు. నలుగురిలో ఒకరిని టార్గెట్ చేయడం వాటికి సరదా! రక్తం రుచి నచ్చితే.. ఎంత అదరగొట్టినా అవి బెదరవు. మన శరీరం నుంచి వెలువడే వాసనలు దోమలకు స్వాగత గీతికలు అవుతాయి. అపరిశుభ్రతే వాటికి మన శరీరంపై దాడిచేసేలా ప్రోత్సహిస్తాయి. అందుకే, ఒకేచోట నలుగురు ఉన్నా.. దోమలు అందరినీ ఒకేలా కుట్టవు. ఒకరిద్దరిపైనే తెగ దాడి చేస్తుంటాయి.

### వాసనలు పసిగట్టి..

ఒక్కొక్కరి నుంచి వచ్చే చెమటను బట్టి వారి చర్మం వాసన ఒక్కోరకంగా ఉంటుంది. వీటిని బట్టికూడా దోమలు ఆకర్షితమవుతాయి. శరీరం ఎక్కువగా చెమట పడితే.. చర్మంపై ఉండే బ్యాక్టీరియా యాక్టివేట్ అవుతుంది. అది కార్బాక్సిలిక్ యాసిడ్‌ను విడుదల చేస్తుంది. ఈ యాసిడ్ దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుందని పలు అధ్యయనాల్లో తేలింది. కాబట్టి, వ్యాయామం, శారీరక శ్రమ ఎక్కువగా చేసిన తర్వాత స్నానం చేయడం అవసరం. దీనివల్ల శరీరం శుభ్రపడి, చెమట వాసన తగ్గి.. దోమలు దరిచేరే అవకాశాలు తగ్గుతాయి.

### బ్లడ్ గ్రూప్‌ను బట్టి..

వాటికి నచ్చిన బ్లడ్‌గ్రూప్ ఉన్నవారినే దోమలు ఎక్కువగా కుడతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ ఎంటమాలజీ నిర్వహించిన ఓ అధ్యయనం తేల్చింది. ఓ పాజిటివ్, ఓ నెగటివ్ బ్లడ్‌గ్రూప్ వ్యక్తులనే దోమలు ఎక్కువగా కుడతాయట. ఆ తర్వాతి స్థానం.. ఏ బ్లడ్ గ్రూప్ వ్యక్తులది. ఈ మూడు బ్లడ్ గ్రూప్‌లు ఉన్నవారితో పోలిస్తే.. మిగతా వారికి దోమల బెడద కాస్త తక్కువగానే ఉంటుందట. అందుకే.. ఓ, ఏ బ్లడ్ గ్రూప్ ఉన్నవారు దోమల నుంచి తప్పించుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 'చలి'తోపాటే దోమలూ విజృంభిస్తాయి. చర్మాన్ని సూదుల్లా గుచ్చి.. రక్తాన్ని పీల్చేస్తుంటాయి. లేనిపోని అనారోగ్యాలకు గురిచేస్తుంటాయి. దోమల్లో 3,500 కన్నా ఎక్కువ జాతులున్నా.. కేవలం ఆడ దోమలు మాత్రమే మనిషిని కుడతాయి. ఎందుకంటే.. ఆడ దోమల్లో గుడ్లు ఎదగాలంటే.. ప్రోటీన్లు అవసరం అవుతాయి. అవి మనిషి రక్తం నుంచే లభిస్తాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. దోమలు కొందరినే టార్గెట్ చేసి వారినే ఎక్కువగా కుడుతుంటాయి. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### కాక్‌టెయిల్ రుచి మరిగి..

మనిషి మనిషికీ శరీరతత్వంలో కొన్నిమార్పులు కనిపిస్తాయి. శరీరం నుంచి వెలువడే వాసనలు, ఉష్ణోగ్రతలు వేర్వేరుగా ఉంటాయి. వీటితోపాటు వాళ్లు వేసుకునే దుస్తుల రంగులను బట్టికూడా దోమలు మనుషులను టార్గెట్‌గా చేసుకుంటాయని సెయింట్ లూయిస్ (అమెరికా)లోని ట్రైసన్ రీసెర్చ్ సెంటర్ పరిశోధకులు చెబుతున్నారు. కొన్నిజాతుల దోమలు ఈ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయట! వాటి ప్రవర్తన కూడా చాలా వింతగా ఉంటుందని పరిశోధకులు తేల్చారు. మనిషి చర్మం.. కొన్ని రసాయనాలతో కూడిన ప్రత్యేకమైన కాక్‌టెయిల్‌ను వాయు రూపంలో అతి స్వల్పంగా బయటికి విడుదల చేస్తుందట. ఈ కాక్‌టెయిల్ వాసన భిన్నంగా ఉన్నవారి వైపు దోమలు ఎక్కువగా ఆకర్షితం అవుతుంటాయట.

### కార్బన్ డయాక్సైడ్‌తో జాడ..

మనిషి శ్వాస ద్వారా బయటికి వదిలే కార్బన్ డయాక్సైడ్ కణాలు.. దోమలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. వీటిద్వారా 30 అడుగుల దూరం నుంచే.. దోమలు మనిషి జాడను గుర్తిస్తాయి. అంతేకాదు.. కార్బన్ డయాక్సైడ్ విడుదలయ్యే రేటును బట్టికూడా ఆకర్షణ ఆధారపడి ఉంటుందట. గర్భిణులు, వ్యాయామాలు ఎక్కువగా చేసేవారు, జీవక్రియ రేట్లు అధికంగా ఉండేవారి నుంచి ఎక్కువ మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ విడుదల అవుతుంటుంది. అందుకే.. వారిని దోమలు ఎక్కువగా కుట్టే అవకాశం ఉంటుంది.

### ముదురు రంగులేస్తే.. మూడినట్టే!

ఓ అధ్యయనం ప్రకారం.. నారింజ, ఎరుపు రంగుల తరంగ దైర్ఘ్యాలకు దోమలు ఎక్కువ ఆకర్షితం అవుతుంటాయని తేలింది. దోమలకు స్పష్టమైన చూపు ఉండదనీ, అందుకే కొన్ని ప్రత్యేక రంగులను మాత్రమే అవి గుర్తించగలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, లేత రంగుల దుస్తులను ధరిస్తే.. దోమల బెడద నుంచి తప్పించు కోవచ్చని సూచిస్తున్నారు

### వేడివేడిగా..

దోమలు వేడి వాతావరణాన్ని ఇష్టపడతాయి. మనిషి శరీర ఉష్ణోగ్రతను బట్టికూడా వారిని కుట్టాలా? వద్దా? అనేది దోమలు నిర్ణయించుకుంటాయట. ఇక సువాసనలు వెదజల్లే సబ్బులు వాడేవాళ్లను కూడా దోమలు ఎక్కువగా కుడతాయి. ఆ సబ్బుల్లోని సువాసనల ప్రభావం.. చర్మంపై చాలాసేపటి వరకు ఉంటుంది. అది దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుంది. అందుకే.. చలికాలంలో అలాంటి సబ్బులను వాడకుండా ఉంటే మంచిదని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు.

# రాజస్థాన్?లో ఈ ప్రదేశాలు ఔరా అనిపిస్తాయి ఒక్కసారైన చూడాలి



దేశంలో అత్యధిక వేడి ప్రాంతం రాజస్థాన్.. థార్ ఎడారి లో ఉన్న ఈ ప్రాంతం అత్యంత ఉష్ణోగ్రత కలిగి అయినప్పటికీ.. రాజస్థాన్ సహజ సౌందర్యం చాలా మంది ప్రయాణికులను ఆకర్షిస్తుంది. రాజస్థాన్‌లోని కొన్ని ప్రదేశాలు వర్షాకాలం లేదా శీతాకాలంలో మరింత అందంగా మారుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం రండి. మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

1 / 5

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

2 / 5

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

3 / 5

జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.

జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.


4 / 5

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ధి చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ధి చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.







# మీరు 24 గంటలు నడిపినా విద్యుత్ బిల్లు జీరో ఎలా





ఇంట్లో ప్రతిరోజూ ఏసీ వాడటం వల్ల నెలాఖరులో పెద్ద మొత్తంలో విద్యుత్ బిల్లు వస్తుంది. చాలా మంది దానిని చూసి షాక్ అయ్యారు. ఈసారి బిందాస్ ఒక పద్ధతి పాటిస్తే 24 గంటలూ ఏసీ నడపగలుగుతాడు. అప్పుడు విద్యుత్ బిల్లు కూడా దాదాపు జీరో అవుతుంది. మరి ఇది ఎలా సాధ్యమో చూద్దాం. ఇంట్లో ప్రతిరోజూ ఏసీ వాడటం వల్ల నెలాఖరులో పెద్ద మొత్తంలో విద్యుత్ బిల్లు వస్తుంది. చాలా మంది దానిని చూసి షాక్ అయ్యారు. ఈసారి బిందాస్ ఒక పద్ధతి పాటిస్తే 24 గంటలూ ఏసీ నడపగలుగుతాడు. అప్పుడు విద్యుత్ బిల్లు కూడా దాదాపు జీరో అవుతుంది. మరి ఇది ఎలా సాధ్యమో చూద్దాం.

**1 / 5**

మీరు మీ విద్యుత్ బిల్లు ఆదా చేసుకోవాలనుకుంటే, ఈసారి విండో ఏసీలు, స్ప్లిట్ ఏసీల గురించి మర్చిపోయి సోలార్ కొనుగోలు చేయవచ్చు. విద్యుత్ బిల్లుల సమస్య నుండి ఉపశమనం పొందగలిగేది సోలార్ ఏసీ మాత్రమే. ఎలక్ట్రిక్ ఎయిర్ కండిషనర్ల కంటే సోలార్ ఏసీ మేలు. ఇది విద్యుత్ బిల్లులను తగ్గించడమే కాకుండా, మరింత చల్లదనాన్ని కూడా అందిస్తుంది. సోలార్ ఏసీని ఉపయోగించడానికి విద్యుత్, ఇన్వర్టర్ అవసరం లేదు. సోలార్ ప్యానెల్స్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ఉపయోగించడం ద్వారా సోలార్ ఏసీలను ఉపయోగించవచ్చు. మీరు మీ విద్యుత్ బిల్లు ఆదా చేసుకోవాలనుకుంటే, ఈసారి విండో ఏసీలు, స్ప్లిట్ ఏసీల గురించి మర్చిపోయి సోలార్ ఎ కొనుగోలు చేయవచ్చు. విద్యుత్ బిల్లుల సమస్య నుండి ఉపశమనం పొందగలిగేది సోలార్ ఏసీ మాత్రమే. ఎలక్ట్రిక్ ఎయిర్ కండిషనర్ల కంటే సోలార్ ఏసీ మేలు. ఇది విద్యుత్ బిల్లులను తగ్గించడమే కాకుండా, మరింత చల్లదనాన్ని కూడా అందిస్తుంది. సోలార్ ఏసీని ఉపయోగించడానికి విద్యుత్, ఇన్వర్టర్ అవసరం లేదు. సోలార్ ప్యానెల్స్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ఉపయోగించడం ద్వారా సోలార్ ఏసీలను ఉపయోగించవచ్చు.





**2 / 5**

సోలార్ ఏసీని ఉపయోగించడానికి అదనపు స్థలం అవసరం లేదు. పైకప్పుపై సౌర ఫలకాలను అమర్చవచ్చు. సోలార్ ఏసీ సూర్యకాంతి నుండి విద్యుత్‌ను సేకరిస్తుంది. బ్యాటరీ పగటిపూట ఛార్జ్ అవుతుంది. అప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్ ఏసీని నడపడానికి ఉపయోగించవచ్చు. సోలార్ ఏసీని ఉపయోగించడానికి అదనపు స్థలం అవసరం లేదు. పైకప్పుపై సౌర ఫలకాలను అమర్చవచ్చు. సోలార్ ఏసీ సూర్యకాంతి నుండి విద్యుత్‌ను సేకరిస్తుంది. బ్యాటరీ పగటిపూట ఛార్జ్ అవుతుంది. అప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్ ఏసీని నడపడానికి ఉపయోగించవచ్చు.

**3 / 5**

మీ ఇంట్లో ఉన్న ఏసీని సోలార్ ఏసీతో భర్తీ చేయడం వల్ల విద్యుత్ బిల్లులు ఆదా అవుతాయి. మార్కెట్‌లో సోలార్ ఏసీలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. కానీ చాలా కంపెనీలు సోలార్ ఏసీలను అమ్మడం లేదు. మీ ఇంట్లో ఉన్న ఏసీని సోలార్ ఏసీతో భర్తీ చేయడం వల్ల విద్యుత్ బిల్లులు ఆదా అవుతాయి. మార్కెట్‌లో సోలార్ ఏసీలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. కానీ చాలా కంపెనీలు సోలార్ ఏసీలను అమ్మడం లేదు.

**4 / 5**

మీరు సోలార్ ఏసీ కొనుగోలు చేసిన తర్వాత, మీ నెలవారీ విద్యుత్ బిల్లు తగ్గుతుంది. అయితే, సోలార్ ఏసీ ధర అంత తక్కువ కాదు. వివిధ బ్రాండ్ల సోలార్ 60,000 నుండి 1 లక్ష రూపాయల వరకు అందుబాటులో ఉన్నాయి. మీరు సోలార్ ఏసీ కొనుగోలు చేసిన తర్వాత, మీ నెలవారీ విద్యుత్ బిల్లు తగ్గుతుంది. అయితే, సోలార్ ఏసీ ధర అంత తక్కువ కాదు. వివిధ బ్రాండ్ల సోలార్ %ాజ%లు 60,000 నుండి 1 లక్ష రూపాయల వరకు అందుబాటులో ఉన్నాయి.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు సోషల్ మీడియాలో అందమైన విలన్ బుల్లితెర బ్యూటీని ఇప్పుడు చూస్తే

బుల్లితెరపై ఈ అమ్మడు చాలా ఫేమస్. హీరోయిన్ గా పలు సీరియల్స్ చేసింది. కానీ ఆ తర్వాత విలన్ గా మారి అదరగొట్టేసింది. సీరియల్స్ ద్వారా తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ కన్నడ బ్యూటీ. ఆ తర్వాత బిగ్ బాస్ రియాల్టీ షోకు ఎంట్రీ ఇచ్చింది.తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. యష్మీ గౌడ.. ఈ పేరు గుర్తుందా.. ? తెలుగు రాష్ట్రాల సీరియల్ ప్రియులకు పరిచయం అవసరంలేని పేరు. ఎన్నో సీరియల్స్ చేసి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. మొదట్లో కన్నడలో పలు సీరియల్స్ చేసింది. యష్మీ గౌడ.. ఈ పేరు గుర్తుందా.. ? తెలుగు రాష్ట్రాల సీరియల్ ప్రియులకు పరిచయం అవసరంలేని పేరు. ఎన్నో సీరియల్స్ చేసి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. మొదట్లో కన్నడలో పలు సీరియల్స్ చేసింది.

**1 / 5**

తెలుగులో స్వాతి చినుకులు సీరియల్ ద్వారా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సీరియల్లో అమాయకమైన హీరోయిన్ పాత్రలో కనిపించిన యష్మీ.. ఆ తర్వాత కృష్ణ ముకుంద మురారి సీరియల్లో విలన్ పాత్రలో కనిపించింది. తెలుగులో స్వాతి చినుకులు సీరియల్ ద్వారా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సీరియల్లో అమాయకమైన హీరోయిన్ పాత్రలో కనిపించిన యష్మీ.. ఆ తర్వాత కృష్ణ ముకుంద మురారి సీరియల్లో విలన్ పాత్రలో కనిపించింది.

**2 / 5**

నెగిటివ్ షేడ్స్ ఉన్న ముకుంద పాత్రలో అదరగొట్టేసింది. ఇందులో ఈ అమ్మడు యాక్టింగ్ వేరేలెవల్ అనే చెప్పాలి. ఈ సీరియల్ తర్వాత బిగ్ బాస్ రియాల్టీ షోలోకి అడుగుపెట్టింది. అయితే ఈ షో ద్వారా మరింత నెగిటివిటీని మూటగట్టింది. నెగిటివ్ షేడ్స్ ఉన్న ముకుంద పాత్రలో అదరగొట్టేసింది. ఇందులో ఈ అమ్మడు యాక్టింగ్ వేరేలెవల్ అనే చెప్పాలి. ఈ సీరియల్ తర్వాత బిగ్ బాస్ రియాల్టీ షోలోకి అడుగుపెట్టింది. అయితే ఈ షో ద్వారా మరింత నెగిటివిటీని మూటగట్టింది.

**3 / 5**

ఇందులో ఆమె ఆట తీరు, ప్రవర్తన పై జనాలు ఆగ్రహం వ్యక్తం



చేశారు. అయితే బిగ్ బాస్ షో నుంచి ఎలిమినేట్ అయిన తర్వాత మరో సీరియల్ చేయలేదు యష్మీ. కానీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో ఆమె ఆట తీరు, ప్రవర్తన పై జనాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే బిగ్ బాస్ షో నుంచి ఎలిమినేట్ అయిన తర్వాత మరో సీరియల్ చేయలేదు యష్మీ. కానీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.

**4 / 5**

తాజాగా నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. లంగావోణిలో ట్రెడిషనల్ బుట్టబొమ్మలా కనిపిస్తుంది యష్మీ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ కట్టిపడేస్తున్నాయి. తాజాగా నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. లంగావోణిలో ట్రెడిషనల్ బుట్టబొమ్మలా కనిపిస్తుంది యష్మీ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ కట్టిపడేస్తున్నాయి

# ఈ అడవుల గురించి తెలిస్తే వెన్నులో వణుకు పుట్టాల్సిందే ఎందుకు ఆలా



భారతదేశంలోని అనేక అడవులు ఉత్కంఠభరితమైన ప్రకృతి దృశ్యాలు, పచ్చదనం, విభిన్న వన్యప్రాణులకు నిలయం. అలాగే వింతైన రహస్యాలు, ఉల్లాసకరమైన జానపద కథలతో కప్పబడిన కొన్ని అడవులకు నిలయం. అలాగే కొన్ని వాటి భయానక ఖ్యాతి, అతీంద్రియ కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందాయి. అలాంటి కొన్ని అడవులు ఏంటి.? ఈరోజు మనం చూద్దాం.. హిల్ ఫారెస్ట్ కుర్సియాంగ్, పశ్చిమ బెంగాల్: భారతదేశంలో అత్యంత భయానక ప్రదేశాలలో ఒకటిగా పిలువబడే డౌ హిల్ ఫారెస్ట్, విక్టోరియా బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిధ్వనించే మర్మమైన అడుగుల చప్పుడుతో వణికిపోతుంది. తలలేని బాలుడి దయ్యంలా కనిపించడం కలవరపెట్టే వాతావరణాన్ని మరింత పెంచుతుంది. డౌ హిల్ ఫారెస్ట్ %-% కుర్సియాంగ్, పశ్చిమ బెంగాల్: భారతదేశంలో అత్యంత భయానక ప్రదేశాలలో ఒకటిగా పిలువబడే డౌ హిల్ ఫారెస్ట్, విక్టోరియా బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిధ్వనించే మర్మమైన అడుగుల చప్పుడుతో వణికిపోతుంది. తలలేని బాలుడి దయ్యంలా కనిపించడం కలవరపెట్టే వాతావరణాన్ని మరింత పెంచుతుంది.

**1 / 5**

సచ్చారి అడవి - త్రిపుర సరిహద్దు, మేఘాలయ: జీవవైవిధ్యంతో సమృద్ధిగా ఉన్న ఈ మేఘాలయ సరిహద్దు అడవిలో ఒక చీకటి కోణం దాగి ఉంది. గిరిజన ఆత్మలు, సందర్శకులను అనుసరిస్తున్న నీడల వ్యక్తుల గుసగుసల కథల కారణంగా స్థానికులు రాత్రిపూట కొన్ని ప్రాంతాలకు దూరంగా ఉంటారు. సచ్చారి అడవి - త్రిపుర సరిహద్దు, మేఘాలయ: జీవవైవిధ్యంతో సమృద్ధిగా ఉన్న ఈ మేఘాలయ సరిహద్దు అడవిలో ఒక చీకటి కోణం దాగి ఉంది. గిరిజన ఆత్మలు, సందర్శకులను అనుసరిస్తున్న నీడల వ్యక్తుల గుసగుసల కథల కారణంగా స్థానికులు రాత్రిపూట కొన్ని ప్రాంతాలకు దూరంగా ఉంటారు.

**2 / 5**

షోలా అడవులు %-% తమిళనాడు: నీలగిరి బయోస్ఫియర్ రిజర్వ్‌లో భాగమైన ఈ అడవులు పగటిపూట అద్భుతంగా, రాత్రిపూట భయంకరంగా ఉంటాయి. పాడుబడిన బ్రిటిష్ బంగ్లాల దగ్గర వెంటాడే కేకలు, పొగమంచులో అదృశ్యమవుతున్న తెల్లటి బొమ్మలు భయాన్ని కలిస్తాయి. షోలా అడవులు %-% తమిళనాడు: నీలగిరి బయోస్ఫియర్ రిజర్వ్‌లో భాగమైన ఈ అడవులు పగటిపూట అద్భుతంగా, రాత్రిపూట భయంకరంగా ఉంటాయి. పాడుబడిన బ్రిటిష్ బంగ్లాల దగ్గర వెంటాడే కేకలు, పొగమంచులో అదృశ్యమవుతున్న తెల్లటి బొమ్మలు భయాన్ని కలిస్తాయి.

**3 / 5**

జటింగా అడవి - అస్సాం: వివరించలేని పక్షుల మరణాలకు ప్రసిద్ధి చెందిన జటింగా అడవి అతీంద్రియ విశ్వాసాలను పెంచుతుంది. స్థానికులు ఈ వింత దృగ్విషయాన్ని విరామం లేని ఆత్మలు లేదా అతీంద్రియ శక్తుల కారణంగా ఆపాదిస్తారు. జటింగా అడవి - అస్సాం: వివరించలేని పక్షుల మరణాలకు ప్రసిద్ధి చెందిన జటింగా అడవి అతీంద్రియ విశ్వాసాలను పెంచుతుంది. స్థానికులు ఈ వింత దృగ్విషయాన్ని విరామం లేని ఆత్మలు లేదా అతీంద్రియ శక్తుల కారణంగా ఆపాదిస్తారు.

**4 / 5**

కుల్ధారా గ్రామ అడవి %-% రాజస్థాన్: శతాబ్దాల క్రితం వెలివేయబడిన కుల్ధారా గ్రామం పొదలతో కూడిన అడవి. ఒక శాపం కారణంగా ఈ గ్రామం ఎలా అయిందని భయానక కథలు ఉన్నాయి. పారానార్మల్ పరిశోధకులు ఇక్కడ వింత అనుభూతులను, ఆకస్మిక ఉష్ణోగ్రత తగ్గుదలను నివేదిస్తారు. కుల్ధారా గ్రామ అడవి %-% రాజస్థాన్: శతాబ్దాల క్రితం వెలివేయబడిన కుల్ధారా గ్రామం పొదలతో కూడిన అడవి. ఒక శాపం కారణంగా ఈ గ్రామం ఎలా అయిందని భయానక కథలు ఉన్నాయి. పారానార్మల్ పరిశోధకులు ఇక్కడ వింత అనుభూతులను, ఆకస్మిక ఉష్ణోగ్రత తగ్గుదలను నివేదిస్తారుష

## 60 రోజుల చెల్లుబాటుతో ఉత్తమ రీఛార్జ్ ప్లాన్స్



మీరు తక్కువ డబ్బుతో దాదాపు 2 నెలల పాటు ఉండే ప్లాన్ కోసం వెతుకుతుంటే, ఈ ప్రత్యేక జాబితాను చూడండి. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రోజుకు రూ. 6 కంటే తక్కువ ధరకే ప్రతిరోజూ డేటా, కాల్‌లను ఆస్వాదించగలరు. మీరు తక్కువ డబ్బుతో దాదాపు 2 నెలల పాటు ఉండే ప్లాన్ కోసం వెతుకుతుంటే, ఈ ప్రత్యేక జాబితాను చూడండి. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రోజుకు రూ. 6 కంటే తక్కువ ధరకే ప్రతిరోజూ డేటా, కాల్‌లను ఆస్వాదించగలరు. చౌకైన 60 రోజుల ప్లాన్‌లు: మీరు తక్కువ ఖర్చుతో దాదాపు 2 నెలల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, మీరు మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించగలిగితే, జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లు మీ ఎంపిక కావచ్చు.

**ఎస్ఎన్ఎల్ రూ.345 ప్లాన్:** రూ.345 ప్లాన్‌లో మీరు పూర్తి 60 రోజుల చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో మీరు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ ప్రతిరోజూ 1 డేటా, రోజుకు 100 ఉచిత ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.5.75.

**ఎయిర్‌టెల్ రూ.619 ప్లాన్:** ఎయిర్‌టెల్ రూ.619 ప్లాన్ 60 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 2.5 డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో పాటు, 60 రోజుల చెల్లుబాటుతో ఉన్న ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. ఈ ప్లాన్ రోజుకు 100 ఉచిత ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది.

**ఎయిర్‌టెల్ రూ.649 ప్లాన్:** ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ 56 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు రోజుకు 100 ఉచిత ప్రయోజనం కూడా లభిస్తుంది. డేటా గురించి మాట్లాడుకుంటే, ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2 డేటా ప్రయోజనాన్ని పొందుతారు.

**బిఎస్ఎన్ఎల్ రూ.347 ప్లాన్:** రూ.347 ప్లాన్ కూడా మీకు ఉత్తమ ఎంపిక. ఈ ప్లాన్‌లో మీకు 56 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఈ ప్లాన్‌లో మీకు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనం లభిస్తుంది. దీనితో పాటు, మీరు ప్రతిరోజూ 2 డేటా, రోజుకు 100 ఉచిత ల ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

**జియో రూ.579 ప్లాన్:** జియో ఈ ప్రీపెయిడ్ ప్లాన్ రోజుకు 1.5 డేటా ప్రయోజనంతో వస్తుంది. మీకు 56 రోజుల వరకు చెల్లుబాటు లభిస్తుంది. ఈ ప్లాన్‌లో మీకు ఉచిత కాలింగ్, రోజుకు 100 %ామీా%లు కూడా లభిస్తాయి. దీనితో పాటు జియో ఈ ప్లాన్‌లో జియో యాప్ ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ. 10.

## మీ కారు కూడా ఎక్కువ ఇంధనం వినియోగిస్తుందా ఇలా చేస్తే మైలేజ్ పెరుగుతుంది



మీ వాహనం మైలేజీని పెంచుకోవాలనుకుంటే ఇంజిన్‌ను క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. అలాగే అధిక వేగంతో డ్రైవింగ్ చేయడాన్ని నివారించండి. ఇది కాకుండా మీరు నూనె నింపినప్పుడల్లా నూనె నాణ్యత అధిక స్థాయిలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించండి.. ఈ రోజుల్లో పెట్రోల్, డీజిల్ కాకుండా ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను కూడా ఎంచుకుంటున్నారు. ప్రజలు ఆశ్రయిస్తున్నారు. చాలా మంది ఇప్పటికీ పెట్రోల్, డీజిల్ వాహనాలపై ఆధారపడి ఉన్నారు. చాలా సార్లు వాహనాలకు ఎక్కువ ఇంధనం అవసరం కావడం ప్రారంభమై మైలేజ్ తగ్గడం తరచుగా కనిపిస్తుంది. వాహనాలు ఎందుకు ఎక్కువ పెట్రోల్, డీజిల్‌ను వినియోగిస్తాయో, తక్కువ మైలేజీని ఇస్తాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. మీ కారు కూడా తక్కువ మైలేజీని ఇస్తుంటే దానికి గల కారణాలను తెలుసుకోండి.

**పాత ఇంజిన్:**

మీ వాహనం ఇంజిన్ పాతదైతే, దాని మైలేజ్ తక్కువగా ఉండవచ్చు. కొన్నిసార్లు పాత ఇంజిన్లలో కూడా సమస్యలు వస్తాయి. దీనితో పాటు పిస్టన్, రింగులు, సిలిండర్ అరిగిపోవడం వల్ల కూడా మైలేజ్ తగ్గుతుంది. ఇంజిన్ నిర్వహణ చాలా ముఖ్యం, దానిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి.

**నాణ్యత లేని ఇంధనం:**

మీరు నాణ్యత లేని ఇంధనం ఉపయోగిస్తే అది మైలేజీని కూడా ప్రభావితం చేస్తుంది. అందువల్ల మీరు ఆయిల్ నింపినప్పుడల్లా, దాని నాణ్యత బాగుందని నిర్ధారించుకోండి. తద్వారా ఇంజిన్ కూడా ప్రయోజనం పొందుతుంది.

**డ్రైవింగ్ అలవాట్లు:**

మీరు అధిక వేగంతో డ్రైవ్ చేస్తే అది ఇంజిన్‌పై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఇంజిన్‌కు ఎక్కువ ఇంధనం అవసరమవుతుంది. మైలేజ్ తగ్గుతుంది. ఇది కాకుండా మీరు పదే పదే బ్రేకులు వేస్తే లేదా వేగాన్ని తగ్గించి పదే పదే వేగాన్ని పెంచితే, అది మైలేజీపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

**పరిష్కారం ఏమిటి?**

మీ వాహనం మైలేజీని పెంచుకోవాలనుకుంటే ఇంజిన్‌ను క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. అలాగే అధిక వేగంతో డ్రైవింగ్ చేయడాన్ని నివారించండి. ఇది కాకుండా మీరు నూనె నింపినప్పుడల్లా నూనె నాణ్యత అధిక స్థాయిలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించండి.

## క్ట్రిక్ వాహనాలకూ బీమా పాలసీలు తీసుకుంటే ఎన్నోప్రయోజనాలు



ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలు మన దేశంలో టాప్ స్పీడ్ లో దూసుకుపోతున్నాయి. ఆధునిక ఫీచర్లు, అవసరాలకు అనుగుణంగా రూపొందించిన వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. తమ స్థోమతకు తగిన విధంగా వివిధ బ్రాండ్లకు చెందిన పలు బైక్ లు, స్కూటర్లను కొనుగోలు చేస్తున్నారు. అయితే చాలామందికి వీటి బీమా (ఇన్స్యూరెన్స్) విషయంలో పలు సందేహాలు తలెత్తున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలకు బీమా ఉంటుందా? వాటిని ఎలా తీసుకోవాలి? పెట్రోలుతో నడిచే వాహనాలకు, వీటికి మధ్య తేడా ఉంటుందా అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల బీమా గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పెట్రోలు వాహనమైనా, ఎలక్ట్రిక్ వెహికల్ అయినా బీమాను తప్పనిసరిగా తీసుకోవాలి. వాహనదారుడు ఆర్థికంగా నష్టపోకుండా బీమా కాపాడుతుంది. వాహనాన్ని ఎవ్వరైనా దొంగిలించినా, ప్రమాదం బారిన పడినా రక్షణ కల్పిస్తుంది. సంప్రదాయ వాహనాల బీమ్మా (పెట్రోలు వాహనాలు) వాటి ఇంజిన్, మెకానికల్ భాగాలను కవర్ చేస్తుంది. ఎలక్ట్రిక్ బైక్ ల బీమా అయితే, వాటిలోని మోటారు, బ్యాటరీ ప్యాక్, అనుబంధ ఎలక్ట్రిక్ సర్క్యూట్ కు వర్తిస్తుంది. ప్రస్తుతం అనేక కంపెనీలు ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో బైక్ ఇన్స్యూరెన్సులు అందజేస్తున్నాయి. వాటిని తీసుకునే ముందు బీమా కవరేజీపై అవగాహన పెంచుకోవాలి. ఈ కింద తెలిపిన అంశాలకు పూర్తి కవరేజీ ఉంటేనే మీకు లాభదాయకంగా ఉంటుంది.

థర్డ్ పార్టీ కవరేజీ

బీమా పాలసీలో థర్డ్ పార్టీ కవరేజీ తప్పనిసరిగా ఉండాలి. ఇది అన్ని వాహనాలకు ఎంతో అవసరం. మీ ఈవీ వల్ల థర్డ్ పార్టీ వ్యక్తులు, వాహనాలు, ఆస్తులకు జరిగిన నష్టాన్ని కవర్ చేస్తుంది.

# ఒక్కసారి ఛార్జ్ చేస్తే 530 కి.మీ. వెళ్లొచ్చు బీవైడీ నుంచి సరికొత్త ఈవీ కారు




చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ..దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈమ్యాక్స్ 7 రూ.26.9 లక్షల నుంచి రూ.29.9 లక్షల మధ్యలో లభించనున్నది. వీటిలో ఆరుగురు కూర్చోవడానికి వీలుండే మాడల్ ధర రూ.26.90 లక్షలు, ఏడు సీట్ల మాడల్ ధర రూ.27.50 లక్షలు, సూపరియర్ మాడల్ రూ.29.30 లక్షల నుంచి రూ.29.90 లక్షల మధ్యలో లభించనున్నది.దీంట్లో 55.4 కిలోవాట్ల బ్యాటరీ ప్రీమియం మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 420 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, అలాగే 71.8 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ 530 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.1 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 180 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఆటోమేటిక్ ట్కక్లైమెట్ కంట్రోల్, వైర్‌లెస్ చార్జర్, ఎయిర్ ఫ్యూరిఫైర్, మూడు ఎయిర్‌బ్యాగ్‌లు వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా బీవైడీఇండియా హెడ్ రాజీవ్ చౌహాన్ మాట్లాడుతూ..దేశీయంగా ప్రవేశపెట్టిన నూతన ఈవీ పాలసీలో ప్రయోజనాలు పొందడానికి దరఖాస్తు చేసుకునే అవకాశాలు లేవని స్పష్టం చేశారు.

# హైడ్రా ఎఫెక్ట్ హైదరాబాద్‌లో భారీగా పడిపోయిన రియల్ ఎస్టేట్



రాష్ట్ర రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగమనంలోకి జారుకున్నది. హైదరాబాద్‌లో వరుసగా పడిపోతున్న ఇండ్ల అమ్మకాలు దీన్నే సూచిస్తున్నాయి మరి. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలోనూ గృహ విక్రయాలు నీరసంగానే సాగాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ బ్రోకరేజీ వేదిక ప్రాప్‌టైగర్.కామ్ మంగళవారం దేశీయ రెసిడెన్షియల్ మార్కెట్‌పై 'రియల్ ఇన్‌సైట్' పేరిట విడుదల చేసిన నివేదిక ప్రకారం.. గత నెల సెప్టెంబర్‌తో ముగిసిన 3 నెలల్లో హౌజింగ్ సేల్స్ ఏకంగా 19 శాతం దిగజారాయి. దేశంలోని 7 ప్రధాన నగరాల్లో ఇదే అత్యధికం కావడం గమనార్హం. నిరుడు జూలై-సెప్టెంబర్‌లో 14,191 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది ఇదే సమయంలో 11,564 యూనిట్లకే పరిమితమయ్యాయి.

**బయ్యర్లలో తగ్గిన ఆసక్తి**

గత ఏడాదిదాకా హైదరాబాద్‌లో పరుగులు పెట్టిన స్థిరాస్తి మార్కెట్.. ఇప్పుడు పడకేసింది. ప్రస్తుతం కొనుగోలుదారుల్లో ఇండ్లను కొనాలన్న ఆసక్తే కనిపించట్లేదని వ్యాపారులు చెప్తున్నారు. మార్కెట్‌లో నెలకొన్న ఇబ్బందికర పరిస్థితులు ఒక కారణమైతే.. రుణ లభ్యత కఠినం కావడం మరో కారణమని వారు అంటున్నారు. కాగా, పరిస్థితులు ఇలాగే సాగితే కేవలం నిర్మాణ రంగమేగాక, దాని అనుబంధ రంగాలూ సంక్షోభంలోకి జారుకుంటాయని ఇండస్ట్రీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.


**హైడ్రా ఎఫెక్ట్**

రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో హైడ్రా ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. హైదరాబాద్‌లో తెచ్చిన హైడ్రా.. ఇతర నగరాల్లోని లావాదేవీలపైనా గట్టి ప్రభావాన్నే చూపుతున్నది. ఇక రాజధానిలోనైతే హైడ్రా దెబ్బకు బయ్యర్లు.. ముఖ్యంగా ఎగువ మధ్యతరగతి వర్గాలు ఇండ్లు, ఫ్లాట్లు, ప్లాట్లు కొనాలనే ఆలోచననే వాయిదా వేసుకుంటున్నారు. దీంతో కొత్త నిర్మాణాలన్నీ ఆగిపోయాయి. ఇప్పటికే పూర్తయిన ఇండ్లనూ కొనేవారు లేకపోవడంతో పెట్టిన పెట్టుబడుల్ని రాబట్టుకొనేందుకు తక్కువ ధరలకు ఇస్తామన్నా ఆదరణే కరువైపోయింది. ఫలితంగా రియల్టర్లు ఆందోళన, ఆవేదన చెందుతున్నారు.

**దేశవ్యాప్తంగా..**

హైదరాబాద్‌సహా మొత్తం దేశంలోని 8 ప్రధాన నగరాల్లో ప్రాప్‌టైగర్.కామ్ తాజా సర్వే జరిగింది. ఇందులో ఢిల్లీ-ఎన్‌సీఆర్ మినహా మిగతా 7 నగరాల్లోనూ హౌజింగ్ సేల్స్ పతనమైనట్టు స్పష్టమైంది. అయితే టాప్-7 నగరాల్లో హైదరాబాద్‌లోనే అత్యధికంగా ఇండ్ల అమ్మకాలు తగ్గినట్టు తేలింది. కాగా, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 29 శాతం విక్రయాలు పెరిగాయి. గతంతో పోల్చితే 7,800 యూనిట్ల నుంచి 10,098 యూనిట్లకు ఎగిశాయి. కోల్‌కతాలో గరిష్ఠంగా 22 శాతం క్షీణించాయి. 3,607 యూనిట్ల నుంచి 2,796 యూనిట్లకు పడిపోయాయి. ఇక బెంగళూరులో 11 శాతం, అహ్మదాబాద్‌లో 9 శాతం, చెన్నైలో 8 శాతం, పుణెలో 3 శాతం, ముంబైలో 1 శాతం చొప్పున సేల్స్ దిగజారాయి.

# కోలుకున్న స్టాక్ మార్కెట్లు 7.5 లక్షల కోట్లు పెరిగిన మదుపరుల సంపద




దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. వరుసగా ఆరు రోజులుగా భారీగా నష్టపోయిన సూచీలు తిరిగి కోలుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లకు లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు సూచీలను ముందువైపుకు నడిపించాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 585 పాయింట్లు అందుకొని 81,635 పాయింట్ల వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ సైతం 217.40 పాయింట్లు ఎగబాకి తిరిగి 25 వేల మార్క్‌ను అధిగమించింది. చివరకు 25,013.15 పాయింట్ల వద్ద స్థిరపడింది. మార్కెట్లు ఉవ్వెత్తున ఎగిసిపడటంతో మదుపరుల సంపద భారీ స్థాయిలో పెరిగింది.గత ఆరు సెషన్లలో రూ.9 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయిన మదుపరులు ఒక మంగళవారం నాడే రూ.7 లక్షల కోట్లకు పైగా పెరగడం విశేషం. దీంతో బీఎస్‌ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ విలువ రూ.7,51,481.51 కోట్లు పెరిగి రూ.4,59,50,926.21 కోట్లు(5.47 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. ఆసియా, యూరప్ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు తోడు ఆర్బీఐ తన పరపతి సమీక్షలో తీసుకునే నిర్ణయం కోసం మదుపరులు వేచి చూస్తుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులను తరలించుకుపోయినప్పటికీ సూచీలు లాభాల్లో ముగిశాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.

# పండగ సీజన్ వేళ దిగివస్తున్న వెండి స్వల్ప ఊరటనిచ్చిన పసిడి నేటి ధరలు ఎలా ఉన్నాయంటే





దసరా పండగ వస్తుందంటే చాలు ఎక్కువ మంది బంగారం, వెండి కొనాలనే ఆసక్తి ఉంటుంది. మహిళలు బంగారం నగలు కొనే సంప్రదాయాన్ని పాటిస్తారు. దసరా నవరాత్రులు మొదలయ్యాయి. ఈ పండగ సీజన్‌లో బంగారానికి, వెండికి డిమాండ్ ఉన్నా.. మరోవైపు ధరలు పెరుగుతూ ఆకాశాన్ని తాకుతున్నాయి. గత రెండు నెలలు నుంచి పసిడి ధరలు పైపైకి పోతూనే ఉన్నాయి. రూపాయి విలువ రోజు రోజుకూ క్షీణించడం డాలర్ విలువ బలపడంతో బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తున్నాయి. నేడు, బంగారం , వెండి ధరలలో హెచ్చుతగ్గులు కనిపించాయి. అయితే రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఈ నేపధ్యంలో ఈ రోజు తెలుగు రాష్ట్రాలతో సహా వివిధ ప్రాంతాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన హైదరాబాద్ సహా విజయవాడ, విశాఖ పట్నంలో 22 క్యారెట్ల బంగారం రూ. 10 మేర తగ్గి ప్రస్తుతం 10. గ్రాముల బంగారం ధర రూ. 70,990వద్ద ఉంది. 24 క్యారెట్స్ ప్యూర్ గోల్డ్ రేటు కూడా రూ. 10 మేర తగ్గి 10 గ్రాములకు రూ. 77,440లు వద్ద కొనసాగుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10. గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల రూ. 71,350 వద్ద ఉండగా.. 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ధర రూ. 77,100 వద్ద కొనసాగుతోంది.

**వెండి ధర:** బంగారం తర్వాత అత్యధికంగా కొనుగోలు చేసే లోహం వెండి. గత 10 రోజులుగా వెండి ధరలు గరిష్టంగానే కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర కేజీ లక్ష లోపు అంటే రూ. 97 వేలు ఉండగా.. హైదరాబాద్ నగరంలో మాత్రం లక్ష దాటింది. తాజాగా హైదరాబాద్ లో కిలో వెండి ధర రూ. 1,03,000లుగా కొనసాగుతోంది.అయితే ఈ బంగారం, వెండి ధరలు స్థానిక పన్నులను బట్టి.. వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందుకనే పసిడి, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి.

# సూపర్ కలర్ ఆప్షన్‌తో నయా వేరియంట్ రిలీజ్ చేసిన టీవీఎస్ ధరెంతో తెలుసా



భారతదేశంలో ఇటీవల కాలంలో బడ్జెట్ బైక్స్ అమ్మకాలు జోరందుకున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు తమకు అనువుగా ఉండే బైక్స్ కోసం సెర్చ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ బైక్స్‌ను రిలీజ్ చేస్తున్నాయి. హెూండా, హీరో, టీవీఎస్ వంటి కంపెనీలు బడ్జెట్ బైక్స్ అమ్మకాల్లో రికార్డులు సృష్టిస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ టీవీఎస్ మోటర్ తన బడ్జెట్ బైక్ అయిన రేడియన్‌లో కొత్త బేస్ వేరియంట్‌ను రిలీజ్ చేసింది. ముఖ్యంగా కొనుగోలుదారులకు సరసమైన ధరలో ఉండేలా ఈ బేస్ వేరియంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. టీవీఎస్ రేడియాన్ ఇప్పుడు ఆల్-బ్లాక్ కలర్ ఆప్షన్లో అందుబాటులో ఉంది. ఈ బైక్ ధర రూ. 58,880 (ఎక్స్-షోరూమ్). ఇది బైక్ వెర్షన్ కంటే రూ. 2,525 తక్కువగా ఉంది. ముఖ్యంగా బేస్ వేరియంట్ మిడ్-టైర్ మోడల్ కంటే రూ. 17,514 తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో టీవీఎస్ రేడియాన్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.కొత్త బేస్ మోడల్ కాంట్రాస్ట్ కోసం బ్రాంజ్ ఇంజిన్ కవర్తో ఆల్-బ్లాక్ పెయింట్ స్కీమ్‌తో వస్తుంది. ఇంధన ట్యాంక్, సైడ్ ప్యానెల్స్‌పై టీవీఎస్ రేడియాన్ బ్రాండ్ వస్తుంది. ఈ అప్‌డేట్స్ కాకుండా ఈ బైక్ సరికొత్త డిజైన్‌తో ఫుల్ బ్లాక్ షేడ్‌తో సహా మొత్తం ఏడు రంగు ఎంపికలతో వస్తుంది. టీవీఎస్ రేడియాన్ బైక్ 109.7 సీసీ ఎయిర్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్ 7,350 ఆర్‌పీఎం వద్ద 8.08 బీహెచ్‌పీ, 4,500 ఆర్‌పీఎం వద్ద 8.7 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.4 స్పీడ్ గేర్బాక్స్‌తో వచ్చే ఈ బైక్ సింగిల్ క్రెడిల్ ట్యూబ్యులర్ ఫ్రేమ్‌పై నిర్మించారు. టీవీఎస్ రేడియాన్ టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్స్, ట్విన్ రియర్ షాక్స్ వినియోగదారులను అమితంగా ఆకర్షిస్తాయి. ఈ బైక్ 10-లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో వస్తుంది. ఈ బైక్ డ్రమ్ వేరియంట్ బరువు 113 కిలోలు ఉంటే డిస్క్ వేరియంట్ బరువు 115 కిలోలు ఉంటుంది. ఈ బైక్ 180 మిమీ గ్రౌండ్ క్లియరెన్స్‌తో ఆకట్టుకుంటుంది. అందువల్ల రోజువారీ ప్రయాణాలకు అనుకూలంగా ఉంటుంది. బేస్ వేరియంట్లో 130 మిమీ ఫ్రంట్ డ్రమ్ బ్రేక్ ఉంటుంది. టాప్ మోడల్లో 240 మిమీ ఫ్రంట్ డిస్క్ లభిస్తుంది. వెనుక బ్రేక్ సెటప్ అన్ని వేరియంట్లలో 110 ఎంఎం డ్రమ్‌తో వస్తుంది. ఈ బైక్ 18 అంగుళాల అల్లాయ్ వీల్‌పై రన్ అవుతుంది. అంతేకాకుండా కంబైన్డ్ బ్రేకింగ్ సిస్టమ్ ఆకట్టుకుంటుంది. అలాగే కలర్ ఎల్‌సీడీ స్క్రీన్, యూఎస్‌బీ పోర్ట్స్ ఈ బైక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

# సెలెబ్రిటీలు సైతం ఇష్టపడే ఎలక్ట్రిక్ స్కూటర్ ఇది ధర కూడా తక్కువే



మన దేశీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకూ అందరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. పర్యావరణ హిత ప్రయాణంతో పాటు మెయింటెనెన్స్ లేకపోవడం, లోకల్ అవసరాలకు చక్కగా సరిపోతుండటంతో అందరూ వీటిని ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ ఇటీవల తన గ్యారేజీకి బీగాస్ ఆర్‌యూవీ 350 ఎలక్ట్రిక్ స్కూటర్ తీసుకొచ్చారు. ముంబైలోని విల్లే పార్లే నుంచి అర్జున్ తన కొత్త రైడ్‌ను ప్రారంభించి, అనేక చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆయన వద్ద ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్ బీగాస్ కంపెనీకి చెందినది. పూర్తి మెటల్ బాడీతో కూడిన ఆర్‌యూవీ ఇది. ఆర్‌యూవీ అంటే రగ్డ్ అర్బన్ వెహికల్. ఈ స్కూటర్ల స్పెసిఫికేషన్లు, ధరలు, ఇతర కీలక వివరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**బీగాస్ ఆర్‌యూవీ 350 ఈవీ..**

బీగాస్ ఆర్‌యూవీ 350 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ ఏడాది జూన్‌లోనే భారత మార్కెట్లో విడుదలైంది. ఈ స్కూటర్ మూడు వేరియంట్‌లలో అందుబాటులో ఉంది. అందులో బేస్ లెక్స్ మోడల్, మిడ్-స్పెక్ ఈఎక్స్ మోడల్, టాప్-ఎండ్ మ్యాక్స్. యాక్టర్ అర్జున్ మ్యాక్స్ వేరియంట్‌ని కొనుగోలు చేశారు.

**బీగాస్ ఆర్‌యూవీ 350 ఈవీ డిజైన్..**

స్కూటర్ సొగసైన, రెట్రో డిజైన్‌ను కలిగి ఉంది. ఇన్‌వీల్ హైపర్‌డ్రైవ్ మోటారును కలిగి ఉంది. ఇది గరిష్టంగా గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఈ స్కూటర్ టాప్ వేరియంట్ 3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ను కలిగి ఉంది. ఈ స్కూటర్ ఒక్కసారి చార్జ్ చేస్తే 120 కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. అయితే, ఇతర రెండు వేరియంట్‌లు 2.3కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ని కలిగి ఉంటాయి. ఇది సింగిల్ చార్జ్ పై 90 కిమీ డ్రైవింగ్ రేంజ్‌ను కలిగి ఉంటాయి.

**బీగాస్ ఆర్‌యూవీ 350 ఈవీ ఫీచర్లు..**

స్కూటర్‌లో 16-అంగుళాల అల్లాయ్ వీల్స్, నోటిఫికేషన్ అలర్ట్‌లు, నావిగేషన్ ప్రాంప్ట్‌లను అందించే 5-అంగుళాల కలర్ టీఎఫ్టీ డిస్‌ప్లే, హిల్-హెూల్డ్ అసిస్టెన్స్, ఫాల్-సేఫ్ టెక్నాలజీ వంటి అనేక ముఖ్యమైన ఫీచర్లు ఉన్నాయి. వెనుకవైపు డ్రమ్ బ్రేక్‌లు, ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్క్, వెనుకవైపు ట్విన్ షాక్ అబ్జార్బర్‌లతో వస్తుంది. ఈ స్కూటర్ మూడు రైడింగ్ మోడ్‌లను పొందుతుంది. అవి ఎకో, రైడ్, స్పోర్ట్. అలాగే మూడు ఛార్జర్ ఎంపికలను అందిస్తుంది. అవి 500వాట్లు, 840వాట్లు, 1350వాట్ల ఫాస్ట్ ఛార్జర్. ఇది క్రూయిజ్ నియంత్రణను కలిగి ఉంది. పూర్తిగా ఛార్జ్ చేయడానికి 2 గంటల 35 నిమిషాలు మాత్రమే పడుతుంది.

**బీగాస్ ఆర్‌యూవీ 350 ఈవీ ధర..**

ఈ స్కూటర్ ఐదు రంగుల ఎంపికలలో అందుబాటులో ఉంది %-% మాగ్నెట్ గ్రే టైరిలతో మిస్టిక్ గ్రీన్, ఆస్ట్రో బ్లూ, బ్లాక్, గ్రాఫైట్ గ్రే విత్ సన్‌సెట్ ఎల్లో వీల్స్, ఫ్యరీ రెడ్ అండ్ బ్లాక్, చివరగా రూజ్ ఆరెంజ్ వీల్స్‌తో ప్లాటినం సిల్వర్.. దీనినే అర్జున్ కపూర్ కొనుగోలు చేశారు.ఇక ధరల విషయానికి వస్తే లెక్స్ వెర్షన్ ధర రూ. 1.09 లక్షలు (ఎక్స్-షోరూమ్), మిడ్-స్పెక్ ఈఎక్స్ వేరియంట్ ధర రూ. 1.24 లక్షలు (ఎక్స్-షోరూమ్), టాప్-ఎండ్ మ్యాక్స్ వేరియంట్ ధర రూ. 1.34 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

# జీపీఎఫ్ వడ్డీ రేటు యథాతథం కానీ ఈపీఎఫ్ కంటే బోలెడన్ని ప్రయోజనాలు




భారతదేశంలోని ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ అంటే పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. ముఖ్యంగా ఉద్యోగులు రిటైర్ అయ్యాక ఈ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా పింఛన్ ఇస్తారు. అయితే భారతదేశంలోని ప్రభుత్వ ఉద్యోగులకు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ అందుబాటులో ఉంటే, ప్రైవేట్ ఉద్యోగస్తులకు ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ అందుబాటులో ఉంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ జనరల్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేటును 17వ త్రైమాసికానికి కూడా 7.1 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. 2024-2025 సంవత్సరంలో జనరల్ ప్రావిడెంట్ ఫండ్, ఇతర సారూప్య ఫండ్‌లకు సబ్‌స్క్రైబర్‌ల క్రెడిట్‌పై జమ అయినప్పుడు 7.1 శాతం (ఏడు పాయింట్ వన్ శాతం) వడ్డీని తీసుకుంటారని ఇటీవల ప్రకటించారు. ఈ విధానం అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు అమల్లో ఉంటుందని ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. ఈ నేపథ్యంలో జనరల్ ప్రావిడెంట్ ఫండ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

జీపీఎఫ్ వడ్డీ రేటు వర్తించే ఇతర ప్రావిడెంట్ ఫండ్‌లు
సాధారణ భవిష్య నిధి (కేంద్ర సేవలు)
కాంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్
ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రావిడెంట్ ఫండ్
రాష్ట్ర రైల్వే ప్రావిడెంట్ ఫండ్
సాధారణ భవిష్య నిధి (రక్షణ సేవలు)
ఇండియన్ ఆర్డినెన్స్ డిపార్ట్‌మెంట్ ప్రావిడెంట్ ఫండ్
భారతీయ ఆయుధ కర్మాగారాల కార్మికుల ప్రావిడెంట్ ఫండ్
ఇండియన్ నేవల్ డాక్‌యార్డ్ వర్క్‌మెన్ ప్రావిడెంట్ ఫండ్
డిఫెన్స్ సర్వీసెస్ ఆఫీసర్స్ ప్రావిడెంట్ ఫండ్
సాయుధ దళాల సిబ్బంది భవిష్య నిధి

జీపీఎఫ్ అంటే..?

జీపీఎఫ్ అనేది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా దీర్ఘకాలిక పెట్టుబడి ఎంపిక. వారు తమ జీతంలో కొంత భాగాన్ని క్రమం తప్పకుండా ఫండ్‌కి జమ చేయాల్సి ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా త్రైమాసిక సమీక్షించే ఈ విరాళాలపై ప్రభుత్వం స్థిర వడ్డీ రేటును అందిస్తుంది. పదవీ విరమణ తర్వాత ఉద్యోగులు మొత్తం సేకరించిన మొత్తాన్ని అందుకుంటారు. వారు సర్వీస్ నుంచి నిష్క్రమించిన తర్వాత వారికి ఆర్థిక భద్రతకు భరోసా ఉంటుంది.

**పన్ను ప్రయోజనాలు**

జీపీఎఫ్ అనేది పన్ను రహిత పదవీ విరమణ, పొదుపు పథకం. కాబట్టి విరాళాలు, దానిపై వచ్చే వడ్డీతో పాటు జీపీఎఫ్ ఖాతా నుంచి వచ్చే రిటర్న్‌లు సెక్షన్ 80సీ కింద పన్ను నుండి మినహాయించారు.

# పల్లెటూరి అందంలో కేతిక సొగసు!



కేతిక శర్మ.. సోషల్ మీడియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్న ఈ బ్యూటీ నిత్యం గ్లామర్ తో వైరల్ అవుతూ ఉంటుంది. కా తన తాజా ఫోటోషూట్‌లో మాత్రం అమ్మడు ఊహించని విధంగా దర్శనమిచ్చింది. గ్రామీణ వాతా వరణంకు తగ్గట్టుగా సాంప్రదాయ టచ్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ ఫోటోల్లో కేతిక తెలుగింటి అమ్మాయి రూపంలో సైకిల్ పక్కన నిలబడి కనిపిస్తుంది. / పసుపు రంగు బ్లౌజ్, పచ్చని లంగా, గోధుమ రంగు పట్టు శాలువాతో ఆమె లుక్ సంప్రదాయ సొగసుకు కొత్త డెఫినిషన్ ఇస్తోంది. “ఆమె ఎక్కడికి వెళ్లినా ఒక చిన్న మెరుపును వదిలి వేస్తుంది” అంటూ క్యాప్షన్ జత చేసి ఆమె పోస్ట్ చేసిన ఈ ఫోటోలు వైరల్‌గా మారాయి. బహుశా ఒక కొత్త పాత్రకు సంబంధించి హింట్ ఇచ్చినట్లు అర్థమవుతుంది. ఈ లుక్‌లో కేతిక తన లంగా ఓనికి వెన్నెల హంగులు జోడించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇలాంటి ట్రెడిషనల్ లుక్‌లో కూడా ఆమె గ్లామర్‌ను ఫోటోషూట్ ద్వారా పంచుకోవడం ఆమె ప్రత్యేకత. ఈ ఫోటోల్లో మామూలుగా కాకుండా కేతిక తనలోని ఇన్నర్ బ్యూటీని ప్రదర్శించింది. ఆమె అందంలో ఎక్కడా లోపం లేకుండా సింపుల్‌గా ఉండేలా ఫోటోలను ప్లాన్ చేసిన విధానం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కేతిక శర్మ తన కెరీర్ విషయానికి వస్తే, ‘రొమాంటిక్’ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తరువాత ‘లక్ష్య’, ‘రంగ రంగ వైభవంగా’ వంటి సినిమాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆక ర్షించింది. కానీ, ఈ చిత్రాలు ఆమెకు పెద్దగా విజయాలు ఇవ్వలేదు. బ్రో సినిమాలో చేసినప్పటికీ ఆమెకు టాలీవుడ్ లో బ్రేక్ రావడం కాస్త ఆలస్యం అయింది. అయినప్పటికీ ఆమె తన ప్రత్యేకమైన లుక్స్‌తో సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ సం పాదించు కుంటోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం ద్వారా కేతిక యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించింది. రెగ్యులర్‌గా ఇలాంటి ట్రెడిషనల్ లుక్స్‌లో కూడా ఫోటోషూట్ చేయడం ద్వారా తన అభిమానులకు కొత్త అనుభూతిని పంచుతోంది.



# ఎల్లో చీర కట్టులో ‘మట్కా’ బ్యూటీ కన్నుల విందు

ఫెమినా మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 కిరీటాన్ని సొంతం చేసుకుని సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 2021లో తెలుగు సినిమా ‘ఇచ్చట వాహనములు నిలుపరాదు’ తో టాలీవుడ్‌కి పరిచయం అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే అవకాశాలు దక్కించుకుంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబో మూవీ ‘గుంటూరు కారం’ లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా చేసినప్పటికీ మంచి గుర్తింపు దక్కిందని మీనాక్షి చౌదరి ఆనందం వ్యక్తం చేసింది. తాజాగా దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన ‘లక్కీ భాస్కర్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన మీనాక్షి చౌదరికి పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయం దక్కింది. ఈ అమ్మడు నటించిన మట్కా సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెగా హీరో వరుణ్ తేజ్, కరుణ కుమార్ కాంబోలో రూపొందిన మట్కా సినిమాలో మీనాక్షి చౌదరి లుక్ తో పాటు, పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని, కీలకంగా ఉంటుందని సమాచారం అందుతోంది. లక్కీ భాస్కర్‌తో సక్సెస్ జోరు మీదున్న మీనాక్షికి మట్కా సినిమా సైతం విజయాన్ని తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. మట్కా సినిమా విడుదల అయిన వెంటనే మీనాక్షి చౌదరి ‘మెకానిక్ రాకీ’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన మెకానిక్ రాకీ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో హీరోయిన్‌గా నటించిన మీనాక్షి చౌదరి మరోసారి హిట్ కొట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మొత్తానికి సినిమాలతో బిజీ బిజీగా ఉన్న మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలోనూ మంచి ఫోటోలను షేర్ చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీకి వచ్చి కొంత కాలమే అయినా అప్పుడే రెండు మిలియన్‌ల ఫాలోవర్స్ కి చేరువైంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎల్లో చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. నడుము అందం చూపిస్తూ చాలా పద్ధతిగా మీనాక్షి చౌదరి కనిపిస్తూ ఉన్నా నెట్టింట వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలకు పెద్ద ఎత్తున లైక్స్ మరియు షేర్స్ దక్కుతున్నాయి. షేర్ చేసిన గంట వ్యవధిలోనే లక్షకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకున్న ఈ ఫోటోలు కన్నుల విందుగా ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి. రాబోయే కాలంలో స్టార్ హీరోలకు మీనాక్షి చౌదరి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# చూపు తిప్పనివ్వని అందాల పాయల్



తెలుగు ప్రేక్షకులకు ‘ఆర్ఎక్స్ 100’ సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ ఆ తర్వాత టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కేవలం హీరోయిన్‌గానే కాకుండా తనకు వచ్చిన ప్రతి ఆఫర్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు తన పాపులారిటీని పెంచుకునే ప్రయత్నం చేసింది. సినిమాల్లో ఈ అమ్మడు బిజీ బిజీగా నటించడం మాత్రమే కాకుండా పలు సినిమాలతో మంచి నటిగా పేరు సొంతం చేసుకుంది, అలాగే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. రాజ్‌పూత్ చివరగా గత ఏడాది మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఆ సినిమాలో పాయల్ నటన అవార్డ్ విన్నింగ్ లెవల్‌లో ఉందని విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. ఆ తర్వాత రక్షణ అనే సినిమాతో వచ్చినప్పటికీ పెద్దగా మెప్పించలేదు. ఈ ఏడాది ఒకే సినిమాకు పరిమితం అయిన పాయల్ వచ్చే ఏడాది తన నుంచి మూడు నాలుగు సినిమాలు వస్తాయని ఇటీవల ఒక చిట్‌చాట్ లో చెప్పుకొచ్చింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన షూటింగ్స్‌ను ముగించాలని భావిస్తున్నట్లుగా పేర్కొంది. %ూశ్రీంశీ =ఝుస% – దీపికా పదుకొణేతో రోహిత్ శెట్టి సోలో సింగం! సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా పాయల్ రాజ్‌పూత్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతోంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెట్టింట అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. క్లీ వేజ్ షో తో పాటు టాప్ యాంగిల్ ఫోటోను షేర్ చేసిన పాయల్ రాజ్ పూత్ కన్నుల విందు చేసింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట గతంలో పాయల్ ఎన్నో స్కిన్ షో ఫోటోలు షేర్ చేసింది. అయితే ఈ ఫోటో చాలా స్పెషల్‌గా అందంగా ఉందని ఆమె ఫ్యాన్స్ తో పాటు పలువురు కామెంట్స్ చేస్తూ లైక్ షేర్ చేస్తూ ఉన్నారు. 2017లో పంజాబీ మూవీ తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన పారాఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తెలుగులో 2018లో ఆర్ఎక్స్ 100 సినిమాజ్ యల్ పూత్ తదుపరి సంవత్సరం వీరే కి వెడ్డింగ్ సినిమాతో హిందీ తో అడుగు పెట్టింది. ఆసినిమా తర్వాత పాయల్ రాజ్ పూత్ వెంకీ మామ, డిస్కో రాజా, ఆర్‌డీఎక్స్ లవ్, మంగళవారం ఇలా పలు సినిమాల్లో నటించింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332